ప్రజాశక్తి
బుధవారం 27 నవంబర్ 2024 8 పేజీలు
ప్రకాశం బాపట్ల







మహాధర్నాలో పాల్గొన్న రైతులు, కార్మికులు, నేతలు

మరో రైతాంగ పోరాటానికి సిద్ధం


- ప్రజల సమస్యలు పట్టని ప్రధాని
- విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకుంటాం
- కేంద్ర ప్రభుత్వ తీరుపై వక్తల మండిపాటు
- ఒంగోలులో మహాధర్నా విజయవంతం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేయటం తప్ప ప్రధాని నరేంద్రమోడీకి ప్రజా సమస్యలు పట్టడం లేదని, రైతాంగ ఉద్యమం సందర్భంగా ప్రధాని ఇచ్చిన లిఖితపూర్వక హామీలను అమలు చేయాలని, లేకపోతే మరో రైతాంగం ఉద్యమానికి సిద్ధమవుతామని రైతు, కార్మిక సంఘాల నాయకులు హెచ్చరించారు. దేశంలోని రైతాంగానికి రాత పూర్వకంగా ఇచ్చిన హామీలపై నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ జిల్లా సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక, వ్యవసాయ కార్మిక, వృత్తి, సామాజిక సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద మంగళవారం మహా ధర్నా నిర్వహించారు. మహాధర్నాకు ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమా రెడ్డి, ఏపి రైతు సంఘం, జిల్లా అధ్యక్షులు జుజ్జురి జయంతి బాబు, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పరిటాల కోటేశ్వరరావు, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు కోడూరి నాంచార్లు, ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్‌రావు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ ఆరు సంవత్సరాల క్రితం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సంయుక్త కిసాన్ మోర్చా నాయకులకు, దేశంలోని రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసిందని ధ్వజమెత్తారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ మొండి వైఖరికి ▶ 3లో



రైతాంగ దుస్థితిని తెలియజేసిన దృశ్య రూపకం



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ తమీమ్అన్సారియా, ఎమ్మెల్యే బిఎన్

రాజ్యాంగం గొప్పతనాన్ని తెలియజేసేందుకే..

- రాజ్యాంగ ఆమోద దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యమదే..
- కలెక్టర్ ఏ.తమీమ్అన్సారియా

5లో

రఘురామకృష్ణంరాజు కేసులో


సిఐడి రిటైర్డ్ అధికారి విజయ్‌పాల్ అరెస్టు

- ఉదయం నుంచి రాత్రి వరకు విచారించిన ఎస్పీ దామోదర్
- రాత్రి 9 గంటలకు అరెస్టు చేసినట్లు వెల్లడి

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

మాజీ ఎంపీ, ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో నిందితుడిగా ఉన్న సిఐడి రిటైర్డు అధికారి విజయాపాల్‌ను ఒంగోలులోని జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం రాత్రి తొమ్మిది గంటల సమయంలో పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో ప్రత్యేక విచారణ అధికారిగా ఉన్న జిల్లా ఎస్పీ దామోదర్ మంగళవారంనాడు విజయాపాల్‌ను విచారించారు. ఉదయం నుంచి రాత్రి వరకూ విచారణ కొనసాగింది. గత ప్రభుత్వ హయాంలో ఎంపీగా ఉన్న రఘు రామకృష్ణంరాజును హైదరాబాద్‌లో అరెస్టు చేసి.. మంగళగిరికి తరలించారు. అప్పట్లో సిఐడి ఏఎస్పీగా విజయాపాల్ ఉన్నారు. ఈయనతో పాటు మాజీ సిఎం వైఎస్.జగన్, అప్పట్లో సిఐడి అదనపు డీజీ సునీల్‌కుమార్, ఇంటిలిజెన్స్ ఛీఫ్‌గా ఉన్న పిఎస్ఆర్.ఆంజనేయులు, గుంటూరు జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ ప్రభావతిలపై రఘురామకృష్ణంరాజు ఇటీవలే గుంటూరు నగరపాలెం స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తనను అక్రమంగా అరెస్టు చేసి కస్టడీలో హింసించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అప్పట్లో ఆయన కాళ్లు బాగా వాచిపోయిన దృశ్యాలూ మీడియాలో వచ్చాయి. కోర్టులోనూ తనను కస్టడీలో బాగా టార్చర్ చేశారని రఘురామకృష్ణంరాజు వెల్లడించిన సంగతి తెలిసిందే. అప్పట్లో తనను హింసించిన సిఐడి అధికారులపైనా, అప్పటి సిఎం జగన్‌పైనా ఫిర్యాదు చేశారు. దీనిపై కూటమి ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది. ఈ కేసు విచారణకు ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్‌ను ప్రత్యేక విచారణ అధికారిగా నియమించింది. దీంతో తొలుత సిఐడి రిటైర్డు అధికారి గతంలోనే ఒకసారి విచారణ చేశారు. మలిదశ విచారణకు మంగళవారం నాడు ఒంగోలుకు పిలిచారు. ఎస్పీ దామోదర్ ఆయన్ను అన్ని కోణాల్లో రహస్యంగా విచారణ చేపట్టారు. రఘురామకృష్ణంరాజును హింసించిన అంశంపైనే విచారణ చేశారని వినికిడి. మీడియాను కూడా ఎస్పీ కార్యాలయంలోని అనుమతించలేదు. రాత్రి 9 గంటల సమయంలో విజయాపాల్‌ను అరెస్టు చేసినట్లు పోలీసు అధికారులు వెల్లడించారు.

ముంచుకొస్తున్న ముప్పు..!



- తుపానుగా బలపడనున్న వాయుగుండం
- రానున్న నాలుగు రోజుల పాటు వర్షాలు
- అప్రమత్తమైన రైతులు
- వరి పైరును కాపాడుకునే చర్యలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన తీవ్ర వాయుగుండం ఉత్తర వాయువ్య దిశగా కదులుతూ బుధవారం నాటికి తుపానుగా బలపడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో కోస్తాంధ్రలోని తీరప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు. ఈ కారణంగా ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో శనివారం వరకు వర్షాలు కురువనున్నాయి. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్ల రాదని, భారీ వర్షాల నేపథ్యంలో వరి కోతలు, ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. వాయుగుండం ప్రభావంతో మంగళవారం నుంచి ఆకాశం మేఘావృతమైంది. గతంలో కన్నా చలి ప్రభావం పెరిగింది. పగటి పూట కూడా మంచుపట్టిన వాతావరణంతో పాటు జల్లులు మొదలయ్యాయి.

బాపట్ల జిల్లాలో ఇప్పుడే వరికోతలు ప్రారంభమయ్యాయి. తుపాను హెచ్చరికల నేపథ్యంలో కోతకు సిద్ధంగా ఉన్న వరిని కొందరు రైతులు కోసి కుప్పలు వేస్తున్నారు. మరికొందరు రైతులు అందుబాటులో ఉన్న కంబైన్డ్ హార్వెస్టర్లను ఇతర ప్రాంతాల నుంచి తెప్పించి కోతలు కోసి ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నారు. కాగా డిసెంబరు మొదటి వారం నాటికి జిల్లాలో సుమారు 50 వేల ఎకరాలలో వరి కోతకు సిద్ధమవుతుంది. కొన్ని ప్రాంతాల్లో వరి పైరు కంకులు పోసుకుని గింజ గట్టి పడే స్థితిలో ఉంది. ఈ దశలో ఉన్న వరి పైరును తుపాను నుంచి కాపాడుకోవడం కష్టమని రైతులు చెబుతున్నారు. భారీ వర్షాలు కురిస్తే వరిపైరు పడిపోతుందని, దీంతో గింజలు నేలపాలవుతాయని, వర్షపు నీటిలో పంట మొత్తం దెబ్బటతింటుందన్న ఆందోళనలో రైతులున్నారు. ప్రధానంగా జిల్లాలోని వేమూరు, రేపల్లె, బాపట్ల వ్యవసాయ డివిజన్లలో వరి సాగు చేసిన రైతులు అపారంగా నష్టపోయే పరిస్థితులున్నాయి.

నీటి నిల్వ పనులు చేపట్టాలి

ప్రజాశక్తి-సిఎస్ పురం

ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో నీటి నిల్వ ఉంచే పనులు చేపట్టాలని ఆ పథకం ఏపీడి రాజారావు తెలిపారు. మంగళవారం మండలంలోని రేగులచిలక గ్రామంలో నీటి నిల్వ చేసే ఇంకుడు గుంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వం నీటిని భూమిలోనికి ఇంకింపచేసే విధంగా ఇంకుడు గుంతలు పనులు చేపట్టాలని తెలిపారు. ప్రతి గ్రామంలో కూలీలందరికీ ఉపాధి పనులు కల్పించాలని కోరారు. అన్ని గ్రామాల్లో నీటి నిలవ కుంటలను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బత్తుల కృష్ణకుమారి, రమణయ్య, ఎపిఓ టి వాక్యవతి, ఇసి రత్నబాబు, టిఏలు, ఎఫ్ఎలు పాల్గొన్నారు.

స్థిరాస్తి రిజిష్టర్ డాక్యుమెంట్లు పోయినవి

మార్కాపురం టౌన్ నందు నివాసం ఉంటున్న వెన్నా పోలిరెడ్డి, తండ్రి: పెద్ద అనంతారెడ్డి నకు చెందిన స్థిరాస్తి రిజిష్టర్ డాక్యుమెంట్లు తేదీ: 10-11-2024న పోయినవి. జిరాక్స్ కాపీలు తీయించుకునేందుకు ఆటోలో వస్తుండగా మార్కాపురం టౌన్ నందు జవహర్‌నగర్ కాలనీ నుండి దోర్నాల సెంటర్ వద్దకు రాగా ప్లాస్టిక్ కవర్ మార్గ మధ్యలో జారిపోయినవి. అందులో రిజిష్టర్ డాక్యుమెంట్లు ఉన్నవి. డాక్యుమెంటు నెం: 13122/2011. ఎవరికైనా దొరికిన యెడల తమకు అందజేయగలరని మనవి.

వెన్నా పోలిరెడ్డి
సెల్ నెం: 9705574006.

స్థిరాస్తి రిజిష్టర్ డాక్యుమెంట్లు పోయినవి

మార్కాపురం టౌన్ నందు నివాసం ఉంటున్న గాయం వెంకట కోటిరెడ్డి, తండ్రి: వెంకటరెడ్డినకు చెందిన స్థిరాస్తి రిజిష్టర్ డాక్యుమెంట్లు తేదీ: 10-11-2024న పోయినవి. జిరాక్స్ కాపీలు తీయించుకునేందుకు ఆటోలో వస్తుండగా మార్కాపురం టౌన్ నందు రామక్రిష్ణ కాలనీ నుండి దోర్నాల సెంటర్ వద్దకు రాగా ప్లాస్టిక్ కవర్ మార్గ మధ్యలో జారిపోయినది. అందులో రిజిష్టర్ డాక్యుమెంట్లు ఉన్నవి. డాక్యుమెంటు నెం: 13121/2011. ఎవరికైనా దొరికిన యెడల తమకు అందజేయగలరని మనవి.

గాయం వెంకట కోటిరెడ్డి
సెల్ నెం: 9989346156.

మహారాజశ్రీ మార్కాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం:250/2024

పళ్ల వాసు .... వాది

వర్సెస్

కంచెర్ల సుబ్బారావు ...... ప్రతివాది

టు,
కంచెర్ల సుబ్బారావు, తండ్రి: నరసింహం
సాయిబాబా నగర్, ఎర్రగొండపాలెం టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు ఓ.ఎస్. 250/2024లో కోర్టు వారు ప్రతివాదికి నోటీసులు ఎన్ని పర్యాయములు జారీ చేసిననూ, అందని కారణంగా కోర్టు వారు పేపరు ప్రకటన కొరకు ఆర్డర్ వేసినారు. కావున మీరు తేదీ: 23-12-2024న స్వయముగా కానీ, మీ వకీలు ద్వారా గానీ ఉదయం 10:30 గంటలకు కోర్టులో హాజరై మీఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీపరోక్షమందు కేసు తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

తేదీ: 23-12-2024. **బి.కాశయ్య,**
మార్కాపురం అడ్వకేట్, మార్కాపురం
సెల్: 9912726289.

జనరల్ నోటీసు

మహారాజ శ్రీ ఒంగోలు 1వ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జివారి కోర్టులో

E.P. No.51/2013
OS.No. 206/2011

ఏలూరి సుబ్బారావు ......DHR

V/s

అయినాబత్తిన కృష్ణయ్య (died) మరియు ఇతరులు, ...JDR's

To.
3వ JDR)
ఆకుల సునీత, భర్త ధనుంజయరావు,
తండ్రి (లేట్) అయినాబత్తిన కృష్ణయ్య ,
ప్లాట్ నెంబర్ G4, మారుతీరామ్ అపార్ట్ మెంట్,
2వలైను ధారావారి తోట, ఒంగోలు టౌన్,
ప్రకాశం జిల్లా.

పై నంబరు EP పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తము ఎన్ని సార్లు నోటీసు పంపినా నోటీసు చేరనందున శ్రీ కోర్టు వారు ప్రజాశక్తి పత్రిక ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున ఈప్రకటన చూసిన తరువాత తేది. 03-12-2024 ఉదయం 10.30లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగాగాని, లేదా అడ్వకేటు ద్వారా గాని హాజరై నీ యొక్క సమాధానం తెలుపుకొనవలసినది, లేని యెడల పై తెలిపిన EP మీ పరోక్షమున తీర్మానించబడునని యిందు మూలంగా మీకు తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
తేది : 21-11-2024. **ఇట్లు**
పంగులూరి గోవిందయ్య,
అడ్వకేట్, ఒంగోలు.

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. NO: 285/2022

Between :
అల్లడి జాన్ పాల్ ....వాది

Vs

మట్టుపల్లి డేవిడ్ .... ప్రతివాది

To
మట్టుపల్లి డేవిడ్ తండ్రి కోటయ్య, ఫైనాన్స్ వ్యాపారం, సంతమాగులూరు గ్రామము, మరియు పోస్టు, సంతమాగులూరు మండలం, బాపట్ల జిల్లా.

పై నెంబరు దావాను వాది దావా పరిహారములు నిమిత్తం దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో ప్రతి వాదియైన మీరు ఇందును గూర్చి మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమనులు పంపినప్పటికీ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా సమనులు జారీ చేయవలసినదిగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏమైననూ అభ్యంతరములు ఉన్నయెడల 23-12-2024 వ తేది ఉదయం 10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, వకీల్ ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలకముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు//

అద్దంకి : **ఇట్లు**
తేది : 26-11-2024 **పంచాగ్నుల రమేష్**
అడ్వకేట్, అద్దంకి బాపట్ల జిల్లా.
సెల్ : 9948788290

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No: 70/2022

Between :
రాయల కోటేశ్వరరావు ....వాది

Vs

మట్టుపల్లి డేవిడ్ .... ప్రతివాది

To
మట్టుపల్లి డేవిడ్ తండ్రి కోటయ్య, ఫైనాన్స్ వ్యాపారం, సంతమాగులూరు గ్రామము, మరియు పోస్టు, సంతమాగులూరు మండలం, బాపట్ల జిల్లా.

పై నెంబరు దావాను వాది దావా పరిహరములు పొందు నిమిత్తం దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో ప్రతి వాదియైన మీరు సదరు దావాలో దావా సమనులు అటులనే సదరు దావాతో పాటు దాఖలు చేసుకొనబడిన I.A.NO: 339/ 2022 నంబరు నందు చూపబడిన షెడ్యూల్ దాఖలా ఆస్తిని అటాచ్మెంట్ బిఫోర్ జడ్జిమెంట్ ఉత్తర్వులు కోరుచూ దాఖలు చేయబడిన పిటిషను నందు ORDER 38 RULE-5 C.P.C ప్రకారం పంపిన నోటీసును తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీయుత కోర్టు వారు మీకు దావా సమను మరియు పిటిషన్ తాలూకు నోటీసు జారీ చేయు నిమిత్తం 13-12-2024 వ తేదికి వాయిదా వేసి ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియ పరచవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. కావున మీరు పై తెలిపిన వాయిదా తేదన ఉదయం 10.30 ని. లకు పై తెలిపిన కోర్టులో స్వయముగా గానీ, వకీల్ ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేనియెడల మీ పరోక్షమున పై కేసులు విచారించి తీర్మానించబడునని ఇందుమూల కముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

అద్దంకి **ఇట్లు**
తేది :26-11-2024 **పంచాగ్నుల రమేష్**
అడ్వకేట్ అద్దంకి బాపట్ల జిల్లా
సెల్ : 9948788290

నోటీసు

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No. 58/2022
in
O.S.No. 10/2022

Kotaru Polaiah and 5 others
… Petitioners / Plaintiffs
Vs.
Paruchu Kumari and 3 others
…. Respondents / Defendants

To :
2 nd Resspondent
Kutala Srinivasa Rao,
S/o. Subbaiah,
Aged 49 years, Hindu,
R/o. D.No. 9-201,
Markapur Town, Prakasam District

పై నెంబరు దావాలోని వాదులు Plaint Schedule ఆస్తిని గూర్చి Right, Title ను Declare చేయమని కోరుతూ దావాలో I.A. 58/2022 నెంబరున Ad-Interium Injunction కొరకు పిటీషను, పై కోర్టులో దాఖలు చేసినందున, ఇందు విషయమై నీకు పలుమార్లు నోటీసులు పంపగా అవి నీకు ముట్టని కారణము చేత, ఈ పేపరు నోటీసు ద్వారా నీకు తెలియజేయునది ఏమనగా 16-12-2024వ తేదీన ఉదయం10:30 గంటలకు పై కోర్టులో, నీవు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసు కొనవలసినది. లేని యెడల I.A.58/ 2022 పిటీషన్‌ను నీపరోక్షమందు విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

మార్కాపురం
వాయిదా: 16-12-2024
Shaik Shahanaj Begum,
Yadanapudi Anil Kumar,
Advocates for Plaintiffs, Markapur.
Cell No. : 9966037275.

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. నెం: 421/2023

గంగిశెట్టి వెంకటమ్మ, మరి కొందరు ..... వాదులు

వర్సెస్

అన్నపురెడ్డి వెంకటరెడ్డి, మరి కొందరు ...... ప్రతివాదులు

టు,
డి2),అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, తండ్రి: వెంకటరెడ్డి
వయసు: 56 సం॥, డోర్ నెం: 1-214-డి-2,
తోటవారి వీధి, మార్కాపురం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు వాది దావా ప్లెయింట్ పరిహారం రాబట్టుకొను నిమిత్తం నీ మీద పర్మినెంట్ ఇంజంక్షన్ నిమిత్తం దావా దాఖలు చేయడం జరిగింది. మీ ఆక్షేపణలు తెలుపుకొనుటకు 06-12-2024వ తేదీకి వాయిదా వేయడమైనది. ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా: 06-12-2024 **ఆర్.శ్రీకృష్ణయ్య,**
మార్కాపురం అడ్వకేట్, మార్కాపురం.

సి.పి.సి. ఆర్డర్ 21 రూల్ 22 నోటీసు

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No. 61/2024
in
O.S.No. 61/2021

Alapati Ramesh …D.Hr.
Vs.
Javvaji Murali …. J.Dr.

To,
J.Dr.
Javvaji Murali, S/o. Velugondaiah, Aged 51 years, Hindu, Private Teacher and Business, R/o. D.No.1-203-Z-73-77-D3, Behind Madina Medicals, Tarlupadu Road, Markapur Town, Prakasam District.

పై నెంబరు EP లోని D.Hr.,కోర్టు వారు 01-04-2022 వ తేదీన పాలించిన డిక్రీని నీ పైన ఎందుకు అమలు జరపకూడదో నీ సంజాయిషీ తెలుపుకొనుటకు EPని దాఖలు చేసినందున ఇందు విషయమై నీకు పలుమార్లు సి.పి.సి. ఆర్డర్ 21 రూల్ 22 నోటీసులు పంపగా అవి నీకు ముట్టని కారణము చేత, ఈపేపరు నోటీసు ద్వారా నీకు తెలియజేయునది ఏమనగా19-12-2024వ తేదీ ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో నీవు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొనవలెను. లేని యెడల EP నీపరోక్షమందు విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

మార్కాపురం
వాయిదా: 19-12-2024
Guruvaiah Katikala (GK)
Advocate for D.Hr.Markapur,
Cell No. : 995163495

వేలం ప్రకటన

మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. No : 10/2023
in
O.S No : 7/2018.

బిట్వీన్:-
మాటూరి వెంకటరత్నం (Died) వగైరాలు.. DHRs
V/s
గడ్డం చెంచయ్య (Died) వగైరాలు ......JDRs

పై నంబరు EP లోని DHRs తమకు JDRs నుండి రావాల్సిన EP బాకీని రాబట్టుకొనుటకు ఈ క్రింది ఉదహ రించిన షెడ్యుల్ అస్తిని వేలం వేయుటకు శ్రీకోర్టువారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కనుక ఆసక్తి గలవారు ఎవరైననూ పై కోర్టులో ది.12-12-2024న ఉదయం 10:30 గంటలకు జరుగు వేలంపాటలో పాల్గొన వచ్చును. కోర్టు షరతుల ప్రకారంగా వేలం జరుప బడును.

షెడ్యూల్ :- ప్రకాశం జిల్లా, (పస్తుత బాపట్ల జిల్లా) (SRO ఇంకొల్లు), ఇంకొల్లు మండలం, పెద్ద నక్కల పాలెం గ్రామం పావులూరు రెవిన్యులో గల S.No-135/3A లో గల ఎ1-36 సెంట్లమెట్ట భూమి (1వ JDRకు చెందినది) దీనికి హద్దులు :-
తూర్పు : N.S.P. కాల్వ.
దక్షిణం : రావిపూడి శ్రీనివాసరావు భూమి .
పడమర : గడ్డం రాగమ్మ @ రాఘవమ్మ భూమి .
ఉత్తరం : గడ్డం వీరనారాయణ భూమి.
DHR విలువ : Rs. 7,00,000/-
అమీనా విలువ : Rs.16,00,000/-
మార్కెట్టు విలువ : Rs. 7,09,800/-
వేలం తేది:- 12-12-2024.
ఫర్ధర్ హియరింగ్ : 19-12-2024.
పర్చూరు
తేదీ : 27-11-2024. **ఇట్లు**
యార్లగడ్డ వెంకటేశ్వరరావు.
DHRs తరుపు న్యాయవాది.
పర్చూరు
Cell No : 9885534996.

ఆర్.ఓ.సి.నెం:877/2019/ఇ1. పురపాలక సంఘము, బాపట్ల,
తేది : 23-11-2024.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
బాపట్ల పురపాలక సంఘము
ఎక్స్ ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ నోటిసు.

బాపట్ల పురపాలక సంఘం పరిధిలో 03 ఆర్థిక సంవత్సరములకు సంభందించి పురపాలక సంఘం సాధరణ నిధులు మరియు వివిధ గ్రాంటులకు సంభందించి జరుగు వివిధ అభివృద్ధి పనులకు గాను 3rd Party Quality Assurance Agency & EOI (Expressing of Interest) NABL (National accreditation board for testing and calibration laboratories) or should have entered with MOU NABL more scope of accreditaion documents అర్హతలు కలిగిన ప్రఖ్యాత కన్సల్టెన్సీలు, అనుభవము కలిగిన ఇంజనీరింగు కాలేజిల నుండి ధరఖాస్తులు కోరడమైనది.

దరఖాస్తు రుసుము	: 10,000/-(GST18.00% తో సహ)
షెడ్యూలు లభించుతేది	: ది.27-11-2024 టు ది.04-12-2024
షెడ్యూలు స్వీకరణ తేది	: ది.05-12-2024
బిడ్స్ ఓపెన్ చేయు తేది	: ది.05-12-2024

మిగతా వివరములకు కమీషనర్, బాపట్ల పురపాలక సంఘం, బాపట్ల జిల్లా (మొబైల్ నెం. 9849906589) వారిని సంప్రదించగలరు.

ఇట్లు
కమీషనర్,
బాపట్ల పురపాలక సంఘం.

KANIGIRI MUNICIPALITY

E-Procurement Short Tender Notice Roc.No. 884/2022/GF/E1, Dt. 26.11.2024
"(1) NIT. No. 18/2024-25 (General Funds), (2) NIT 19/2024-25 (15th F.C.)
General Fund Rs. 39.00 Lakhs & 15th Finance Commission Grant Rs. 37.00 Lakhs

Further details can be seen at 'e' procurement Market place in www.ape-procurment.gov.in officer inviting bids Commissioner, Kanigiri Municipality Kannigiri, Andhra Pradesh.

Ph : 9440418982

Sd/- XXXXXXX
Commissioner,
Kanigiri Municipality

దావా సమను

మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No. 10/2022

Kotaru Polaiah and 5 others …. Plaintiffs
Vs
Paruchu Kumari and 3 others
… Defendants

To :
2 nd Defendant
Kutala Srinivasa Rao,
S/o. Subbaiah, Aged 49 years, Hindu,
R/o. D.No. 9-201, Markapur Town,
Prakasam District.

పై నెంబరు దావాలోని, వాదులు దావా పరిహారం నిమిత్తం అనగా దావా Plaint 'A' Schedule లోని ఆస్తికి 1వ వాదిని, 'B' లోని ఆస్తికి 2వ వాదిని, 'C' Schedule లోని ఆస్తికి 3వ వాదిని, Absolute Owners గా వారి Right, Title ను Declare చేయమని పై కోర్టులో, పై నెంబరున వాదులు మీ మీద దాఖలు చేసియున్నారు. ఇందు విషయమై నీకు పలుమార్లు దావా సమన్లు పంపగా అవి నీకు ముట్టని కారణము చేత ఈ పేపరు దావా సమను ద్వారా నీకు తెలియజేయునది ఏమనగా పై కోర్టులో 16-12-2024వ తేదీ ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసు కొనవలసినది. లేని యెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

మార్కాపురం
వాయిదా: 16-12-2024
Shaik Shahanaj Begum,
Yaddanapudi Anil Kumar,
Advocates for Plaintiffs, Markapur.
Cell No. : 9966037275.

ప్రజాశక్తి
3
బుధవారం 27 నవంబర్ 2024



సిఐటియు ఆధ్వర్యంలో ప్రదర్శన

మరో రైతాంగ పోరాటానికి సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

నిరసనగా దేశవ్యాప్తంగా 500 జిల్లాలలో సంయుక్త కిసాన్ మోర్చా, ట్రేడ్ యూనియన్స్ ఐక్యవేదిక, ప్రజా సంఘాలు, వత్తి సంఘాల ఆధ్వర్యంలో దేశ ప్రజలు అత్యంత పవిత్ర దినంగా పాటించే రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిరసన కార్యక్రమాలు చేపట్టిందన్నారు. రాజ్యాంగం ప్రకారం సంపన్నులపై పన్నులు వేసి దేశంలోని ప్రజానీకానికి నాణ్యమైన విద్య, వైద్యాన్ని అందించాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా జాతీయ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు మాట్లాడుతూ రైతు ఆత్మహత్యల నివారణకు కేరళ రాష్ట్రంలో మాదిరిగా రైతు రుణ ఉపశమన చట్టంలో పార్లమెంటులో ఆమోదించి అన్ని రాష్ట్రాలలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె వీరారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ రైతు కమిషన్ సిఫార్సుల మేరకు సమగ్ర పంటల ఉత్పత్తి వ్యయానికి 50 శాతం కలిపి చట్టబద్ధ ఎంఎస్‌పిలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం బడా పారిశ్రామికవేత్తలకు రూ.14.65 లక్షల కోట్లు రుణమాఫీ చేసిన తీరుగా ప్రకతి వైపరీత్యాలు, చీడపీడలు, ధరల పతనం, రుణ భారంల వల్ల లక్షలాదిమంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న నేపథ్యంలో ఒక పర్యాయం పంట రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.లలితకుమారి మాట్లాడుతూ వ్యవసాయ విద్యుత్ నీటి మోటర్లకు స్మార్ట్ మీటర్ల బిగింపు నిర్ణయాన్ని విరమించుకోవాలన్నారు. అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కె నాంచార్లు మాట్లాడుతూ అటవీ హక్కుల పరిరక్షణ చట్టానికి సవరణ చట్టం 2023ను ఉపసంహరించుకోవాలని కోరారు. ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రావు మాట్లాడుతూ ఉపాధి హామీ పని దినాలను 200 రోజులకు పెంచి, రోజువారి వేతనం రూ.600 ఇవ్వాలని, పట్టణ ప్రాంతాలలో చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రకాశం, నెల్లూరు, కడప ప్రజలకు తాగునీరు, సాగునీరు అందించే వెలిగొండ ప్రాజెక్టును ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించి పూర్తి చేయాలన్నారు. నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కాలువల పనులు, సొరంగాల నిర్మాణానికి తక్షణమే రూ.రెండు వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటేనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను విరమించుకోవాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.మోహన్ మాట్లాడుతూ వెనుకబడిన ప్రకాశం జిల్లాను పారిశ్రామికంగా అభివద్ధి చేసేందుకు నిమ్జ్ పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దశాబ్దాల పాటు సంఘటిత శక్తితో కార్మిక లోకం సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి తెచ్చిన కార్మిక వ్యతిరేక కార్పొరేట్ అనుకూల నాలుగు లేబర్ కోట్లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఎం విజయ మాట్లాడుతూ మగవారితో పాటు సమానంగా మహిళలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కె రమాదేవి మాట్లాడుతూ కుటుంబాలను నాశనం చేస్తున్న మద్యాన్ని నిషేధించాలన్నారు. పిఒడబ్ల్యు జిల్లా కార్యదర్శి మంజుల మాట్లాడుతూ రోజురోజుకీ దేశంలో మహిళలపై పెరుగుతున్న హత్యలు, అత్యాచారాలు, దాడులను నివారించేందుకు ప్రత్యేక చట్టాలు తేవాలని డిమాండ్ చేశారు. మహాధర్నాకు జిల్లాలోని యర్రగొండపాలెం, మార్కాపురం, కనిగిరి, కొండేపి, శింగరాయకొండ, పొదిలి, నాగులుప్పలపాడు, టంగుటూరు, సంతనూతలపాడు, చీమకుర్తి, కొనకనమిట్ల, మర్రిపూడి, త్రిపురాంతకం, మద్దిపాడు, ఒంగోలు రూరల్, కొత్తపట్నం మండలాల నుండి రైతాంగం, కార్మికులు, మహిళలు అనేక వందల మంది పాల్గొని జయప్రదం చేశారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

ధర్నా అనంతరం డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందజేయాలని కోరుతూ కలెక్టర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజాకళామండలి రాష్ట్ర అధ్యక్షులు కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి దేశింగరావు, శ్రీనివాసరావు, ప్రజానాట్యమండలి నాయకులు ఉబ్బా కోటేశ్వరరావు, అభ్యుదయ గీతాలు ఆలపించారు. అరుణోదయ చొప్పర జాలన్న ఆధ్వర్యంలో దేశంలోని రైతాంగ దుస్థితిని తెలియజేస్తూ ఏర్పాటుచేసిన దృశ్య రూపకం ప్రజలను బాగా ఆకట్టుకుంది. మహా ధర్నాలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కె మాబు, వి బాలకోటయ్య, ఏపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు జాలా అంజయ్య, పిఒడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి బి.పద్మ, సిఐటియు నాయకులు కాలం సుబ్బారావు, ఎం.రమేష్, గిరిజన సంఘం నాయకులు శ్రీరామ శ్రీనివాసులు, కెఎంపిఎస్ నాయకులు జార్జి, నరసింహారావు, రచయిత పిన్నిక శ్రీనివాసరావు, కార్మిక సంఘం నాయకులు శివరాం, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, అధిక సంఖ్యలో వ్యవసాయ, రైతు సంఘం, రైతులు, కార్మిక సంఘాల నేతలు పాల్గొన్నారు.

సిఐటియు నేతల ప్రదర్శన

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేపట్టిన మహాధర్నాలో సిఐటియు జిల్లా కమిటీ నేతలు పాల్గొన్నారు. తొలుత ఒంగోలు నగర పాలక సంస్థ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వద్ద ప్రదర్శన నిర్వహించారు. నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, వెలిగొండ ప్రాజెక్టు వెంటనే పూర్తి చేయాలని, స్కీం వర్కర్స్, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, విశాఖ ఉక్కును రక్షించాలని వంటి డిమాండ్లతో మహాధర్నాలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాలం సుబ్బారావు, ముప్పా రమేష్, జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, సిహెచ్ రాంబాబు, టంగుటూరు రాము, బంకా సుబ్బారావు, పల్లమల్లి ఆంజనేయులు, ఈదర అన్నపూర్ణ, ఉబ్బా ఆదిలక్ష్మి, తంబి శ్రీనివాసులు, జి వందనం, తంగిరాల మహేష్, విజయ, కొర్నెపాటి శ్రీనివాసరావు, జి.శేషయ్య, బివి రావు, అల్లడి సుబ్బారావు, బి.వెంకటరావు పాల్గొన్నారు.



విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేస్తున్న దాత సత్యనారాయణ రెడ్డి

క్రీడా దుస్తులు అందజేత

ప్రజాశక్తి-మద్దిపాడు

విద్యార్థులు క్రీడల్లో రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని దాత, వైసిపి నాయకులు పల్లకి వెంకట సత్యనారాయణ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని గుండ్లపల్లి జడ్‌పి పాఠశాలకు చెందిన 50 మంది విద్యార్థులకు సత్యనారాయణరెడ్డి తమ సొంత నిధులతో మంగళవారం క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలతో పాటు చదువుల్లో కూడా రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం రూ.15 వేల విలువైన క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణరెడ్డికి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాకయుడు ప్రభాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండల పరిధిలోని దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలోనున్న ఇష్టకామేశ్వరి గిరిజన గూడెంలో పాలుట్ల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ కె. వెంకటేశ్వర్లు నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జ్వరాలతో బాధ పడుతున్న వారి నుంచి రక్తపూతలు సేకరించారు. సెలైన్లు పెట్టారు. అవసరమైన మందులు అందజేశారు. సీజనల్ వ్యాధులతో బాధ పడుతున్న రోగులకు పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు. చిన్నారులు, గర్భిణులకు వ్యాక్సిన్లు వేశారు. రక్తహీనతతో బాధ పడుతున్న వారికి ఐరన్ మాత్రలు, ప్రొటీన్ పౌడర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.వెంకటేశ్వర్లు నాయక్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. దోమలు కుట్టకుండా దోమ తెరలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది జానారెడ్డి, మాధవీలత, నలగాటి వెంకట్రామయ్య నాయుడు, సుజాత, కొండయ్య, ఆశా కార్యకర్తలు, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు పాల్గొన్నారు.

రాగితీగ చోరీ

ప్రజాశక్తి -కొనకనమిట్ల

గుర్తుతెలియని వ్యక్తులు ట్రాన్స్‌ఫార్మర్‌ను పగులగొట్టి అందులోని రాగి తీగను చోరీ చేశారు. ఈ ఘటన మండల కేంద్రమైన కొనకనమిట్ల గ్రామంలో చోటు చేసుకుంది. అందిన వివరా ప్రకారం.. రైతులు మిర్చి పంటకు నీరు పెట్టేందుకు పొలం వెళ్లారు. అయితే ట్రాన్స్‌ఫార్మర్ పగులగొట్టి అందులోని రాగి తీగ అపహరించి ఉంది. దీంతో రైతులు పునుగోటి తిరుపతిరెడ్డి, పునుగోటి కొండారెడ్డి, సురవరపు పెద్దవెంకటరెడ్డి, పునుగోటి నాగిరెడ్డి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ రాజ్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాలలోని శ్రీశైలం బస్టాండ్ వద్ద ఎస్ఐ మహేష్ మంగళవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలకు సంబంధించిన పత్రాలు లేని వారికి జరిమానా విధించారు. ద్విచక్ర వాహనాన్ని నడుపుతున్న బాలుడిని అదుపులోకి తీసుకొని వాహనాన్ని సీజ్‌చేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-చీమకుర్తి

రాజ్యసభ మాజీ సభ్యులు, చేనేత బంధు కీర్తిశేషులు ప్రగడ కోటయ్య 29వ వర్ధంతి మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత కార్యాలయ ఆవరణలోని ప్రగడ కోటయ్య విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ బీసీ వసతి గహం విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గోపురం రాజలక్ష్మి, పద్మశాలి యువసేన రాష్ట్ర ప్రతినిధి గోపిశెట్టి రామాంజనేయులు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దోమల పుల్లయ్య, కౌన్సిలర్ సోమా శేషాద్రి, సోమా యానాదిశెట్టి, అవ్వారి ఆదినారాయణ, తాటికొండ వెంకటనారాయణ, మర్రి లక్ష్మీనారాయణ, హరిప్రసాదరావు పాల్గొన్నారు.

మహిళ దారుణ హత్య

- టంగుటూరులో ఆలస్యంగా వెలుగు చూసిన వైనం
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఒంగోలు డిఎస్‌పి శ్రీనివాసరావు

ప్రజాశక్తి- టంగుటూరు

గుర్తుతెలియని వ్యక్తులు వికలాంగ మహిళను దారుణంగా హత్య చేశారు. ఈ ఘటన మండల కేంద్రమైన టంగుటూరు వాణినగర్‌లో మంగళవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అందిన వివరాల ప్రకారం... టంగుటూరు మండలం కొణిజేడు గ్రామానికి చెందిన పెద్దరంగారెడ్డికి బోడపాటి హైమావతి (41)తో 25 సంవత్సరాల క్రితం వివాహమైంది. పెద్ద రంగారెడ్డి కారు డ్రైవరుగా పని చేస్తున్నాడు. వారు గత కొంత కాలంలో ఒంగోలులో కాపురం ఉన్నారు. రెండేళ్ల క్రితం టంగుటూరుకు వచ్చి నివాసముంటున్నారు. పెద్దరంగారెడ్డి తిరుపతి జిల్లా శ్రీసిటీలో కారు డ్రైవరుగా పనిచేస్తున్నారు. వారానికి ఒకసారి టంగుటూరుకు వచ్చి పోతుంటాడు. వికలాంగురాలైన హైమావతి ఇంటి వద్దే ఉంటుంది. ఈ క్రమంలో ఈనెల 23న రంగారెడ్డి టంగుటూరు వచ్చాడు. 24న తిరిగి శ్రీసిటీ వెళ్లాడు. సోమవారం ఉదయం హైమావతి సెల్‌కు ఫోన్ చేశాడు. ఫోన్ స్విచ్చాఫ్‌లో ఉంది. దీంతో నాగులుప్పలపాడు మండలం పెదకళ్ళ గుంటలో ఉన్న తమ పెద్ద కుమార్తెకు ఈ విషయం గురించి తెలిపాడు. అదేవిధంగా టంగుటూరులోఉన్న తమ తమ్ముడికి విషయం చెప్పాడు. రంగారెడ్డి సోదరుడు ఇంటికి వెళ్లి చూడగా తాళం వేసి ఉంది. హైమావతి గుడిపోయి ఉంటుందేమోనని తన అన్నకు చెప్పి వెళ్లిపోయాడు. ఎంతకీ తాళం తీయక పోవడాన్ని గమనించిన స్థానికులు అనుమానంతో మృతురాలి కుమార్తె, అల్లుడికి సమాచారం అందించారు. వారు టంగుటూరు వచ్చి ఇంటి తాళం పగులగొట్టి చూడగా హైమావతి రక్తపు మడుగులో పడి ఉంది. ఆమె పక్కన రెండు కత్తులు ఉన్నాయి. గొంతుపై తీవ్ర గాయం ఉంది. గొంతుకు కండువా బిగించి ఉపిరి ఆడకుండా చేసినట్లుగా ఆనవాళ్లు కనిపించాయి. ఇంట్లోని సామగ్రి చెల్లాచెదురుగా పడేసి ఉంది. బీరువా తెరిచి ఉంది. ఘటనా స్థలంలో కారం చల్లిఉంది. దీంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మహిళ మృతదేహాన్ని పరిశీలించారు. డాగ్ స్కాడ్ పిలించారు. డాగ్ స్కాడ్ మహిళ హత్యకు వినియోగించిన కండువా, ఇతర సామగ్రిని వాసన చూసింది. అనంతరం ఇంటి నుంచి కొంత దూరం వెళ్లి మళ్లి ఇంటి వద్దకు వచ్చి నిలిచింది. క్లూస్ టీం ఘటనా స్థలంలో వేలిముద్రలు సేకరించారు. ఒంగోలు డిఎస్‌పి రాయపాటి శ్రీని వాసరావు ఘటనా స్థలాన్ని పరిశీ లించారు. ఘటన జరిగిన పక్క ఇంటిలో సిసి కెమెరాల పుటేజీని పరిశీలించారు. ఘటనా స్థలాన్ని శింగరాయకొండ సిఐ హాజరత్తయ్య, టంగుటూరు ఎస్ఐ నాగమల్లేశ్వరరావు, పోలీసు సిబ్బంది పరిశీలించారు.



ఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసు అధికారులు



హత్యకు గురైన మహిళ

విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వం బాటలు

- బాపట్లలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో పాల్గొననున్న సిఎం చంద్రబాబు
- కలెక్టర్ వెంకట మురళి



మాట్లాడుతున్నకలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తూనే వారి భవిష్యత్తు నిర్మాణానికి ప్రభుత్వం బాటలు వేస్తోందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిసెంబర్ 7వ తేదీన బాపట్లకు రానున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో మంగళవారం స్థానిక బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ముందస్తు సమావేశం జరిగింది. విద్యార్థుల స్థాయిని గుర్తించి మట్టిలో మాణిక్యాలను వెలికితీయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. పిల్లలను సరిదిద్దడం, చైతన్య పరచడం, ఉన్నతంగా ఎదగడానికి అవకాశాలు కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. పిల్లల భవిష్యత్తు నిర్మాణానికి పునాదులు వేసేలా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. విద్యార్థులు చదువులో ఎలా ఉన్నారో వారి స్థాయిని గుర్తించడం, క్రమశిక్షణ, నైతిక ప్రవర్తన, మానసిక స్థితిని గుర్తించడానికే సమావేశాలను ప్రభుత్వం ప్రారంబిస్తుందన్నారు. ఇతర రాష్ట్రాలలో అమలయ్యే విధానాలను గుర్తించి మరింత మెరుగ్గా రాష్ట్రంలోని విద్యా విధానం అమల్లోకి తెచ్చేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బాపట్ల జిల్లాలోని అన్ని పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశాలు డిసెంబర్ 7వ తేదీన జరుగుతాయన్నారు. 135 సంవత్సరాల చరిత్ర ఉన్న బాపట్ల మున్సిపల్ పాఠశాలలో జరిగే సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరు కానున్నారని తెలిపారు. ఉదయం 9 గంటలకు సమావేశం మొదలవుతుందని, విద్యార్థుల ప్రోగ్రెస్‌పై చర్చ జరుగుతుందన్నారు. విద్యార్థుల్లో స్ఫూర్తి నింపడానికి ఇక్కడే చదివి విభిన్న రంగాలలో ఉన్నత స్థాయికి ఎదిగిన వారిని ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. సమావేశానికి హాజరయ్యే తల్లులకు ముగ్గులు పోటీ నిర్వహిస్తామని, టగ్గాఫ్ వార్ పోటీలు జరుపుతామన్నారు. విజయం సాధించిన తల్లిదండ్రులకు ముఖ్యమంత్రి బహుమతులు అందజేస్తారన్నారు. తదుపరి సహపంక్తి భోజనంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, అధికారులు పాల్గొంటారని చెప్పారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ బడులు: ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్ర ప్రభుత్వం తీర్చిదిద్దుతుందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. దేశాభివృద్ధికి విద్యార్థులే వెన్నెముక లాంటివారని, వారి కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందన్నారు. జవాబుదారీతనంతో ఉపాధ్యాయులు పని చేయాలని, చక్కగా విద్యాబోధన అందించాలన్నారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులుగా మారతారని, అలాంటి వారిని చక్కగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. పిల్లలకు నాణ్యమైన విద్య అందిస్తే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఇందు కోసం సీఎం విశేషంగా కృషి చేస్తున్నారని వివరించారు. విద్యతోనే అభివృద్ధి జరుగుతుందన్నారు.

బాపట్లలో 1889లో ప్రారంభమైన పాఠశాల

దేశ నిర్మాణం తరగతి గదిలోని ప్రారంభమవుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం తెలిపారు. విద్యతోనే దేశం పురోభివృద్ధిలో పయనిస్తుందని చెబుతూ నిరోపితమైన విషయాలను ఆయన ఉటంకించారు. సిఎమ్ పాల్గొంటున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ జరుగనున్న బాపట్ల పాఠశాల 1889లో ప్రారంభమైందన్నారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో 912 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని చెప్పారు. దేశంలో మేధావులు, శాస్త్రవేత్తలంతా పాఠశాలల్లో ఓనమాలు దిద్దిన వారేనని బాపట్ల ఆర్డీవో పి.గ్లోరియా చెప్పారు. పాఠశాలలో జరిగే తల్లిదండ్రుల సమావేశాన్ని జయప్రదం చేయాలన్నారు. విద్యతోనే భవిష్యత్తు ఉంటుందని బెటర్ ఫర్ బాపట్ల అధ్యక్షుడు సాయిబాబా తెలిపారు. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులలో ఆరుగురు పద్మశ్రీ అవార్డులు పొందిన వారు, మరో ఆరుగురు ఐఎఎస్, ఐపీఎస్ అధికారులు ఉన్నారని గుర్తు చేశారు. పూర్వ విద్యార్థులను ఆహ్వానించడం శుభపరిణామం అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి-వేమూరు

చుండూరు మండలంలోని చినగాదెలవర్రు గ్రామానికి చెందిన గండికోట రాజు, భట్టిప్రోలు మండలం గొరిగపూడి గ్రామానికి చెందిన వరికూటి లక్ష్మీ సుజాత, భట్టిప్రోలు గ్రామానికి చెందిన ఆత్మూరి భవాని, గేదల శ్రీనివాసరావులకు వేమూరు ఎమ్మెల్యే నక్క ఆనందబాబు సీఎం సహాయనిధి చెక్కులు అందజేశారు. అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్న వీరు చికిత్స కోసం అయిన బిల్లులను నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం కార్యాలయానికి పంపారు. తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కు రూపంలో గండికోట రాజుకు రూ.83,387, వరికూటి లక్ష్మీ సుజాతకు రూ.1,79,754, ఆత్మూరి భవానికి రూ.40,000, గేదల శ్రీనివాసరావు రూ.20,524 చొప్పున మొత్తం రూ.3,23,395 మంజూరు కాగా చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు.



మొక్క నాటుతున్న డ్వామా పీడీ విజయలక్ష్మి

ప్రకృతిని కాపాడుకుంటేనే భవిష్యత్తు

డ్వామా పీడీ విజయలక్ష్మి

ప్రజాశక్తి-చెరుకుపల్లి

భవిష్యత్తు తరాలకోసం ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందని డ్వామా పీడీ విజయలక్ష్మి అన్నారు. జాతీయ రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని బలుసుల పాలెం పంచాయతీ అమ్మిరెడ్డి పాలెంలో అభివృద్ధి చేసిన చెరువు వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డ్వామా పీడీ విజయలక్ష్మి, చెరుకుపల్లి ఎస్ఐ అనిల్ కుమార్, తహశీల్దార్ పద్మావతి, సర్పంచి కొనకాల నాగమల్లేశ్వరి, కొనకాల రవి కిరణ్ గౌడ్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ గత ఏడాది కేంద్ర ప్రభుత్వం అమృత సరోవర్ పథకంలో భాగంగా అమ్మిరెడ్డిపాలెం చెరువును ఆధునికీకరించినట్లు తెలిపారు. భవిష్యత్తు తరాలకు ప్రకృతి సంపదను అందించే లక్ష్యంతో అమృత్ సరోవర్ పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంఆర్‌కె మూర్తి, దివి రాంబాబు, మల్లాది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదిగా రవికుమార్



రవికుమార్

ప్రజాశక్తి-రేపల్లె

ప్రముఖ హైకోర్టు న్యాయవాది, రేపల్లె పట్టణానికి చెందిన పోనకంపల్లి రవి కుమార్ హైకోర్టులో ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్‌కి స్టాండింగ్ కౌన్సిల్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ తనని నియమించిన హైకోర్టు అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్‌కి ధన్యవాదాలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన ప్రముఖ హైకోర్టు సీనియర్ న్యాయవాది గింజుపల్లి సుబ్బారావు హైకోర్టు పబ్లిక్ ప్రోసిక్యూటర్ లక్ష్మీనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్‌ను మిత్రులు, శ్రేయోభిలాషులు, న్యాయవాదులు, మీడియా ప్రతినిధులు అభినందించారు.

బాపట్ల డివిజన్ స్థాయి క్విజ్ పోటీలు



విద్యార్థులతకు ప్రశంసాపత్రాలు అందజేసిన నిర్వాహకులు

ప్రజాశక్తి - నిజాంపట్నం

రాజ్యాంగ దినోత్సవం, సాంఘిక శాస్త్ర దినోత్సవం పురస్కరించుకుని ఏపీ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం (ఏపీ ఎస్ఎస్టిఎఫ్) ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని చింకపాలెం జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. బాపట్ల జిల్లాలో బాపట్ల డివిజన్ స్థాయిలో భారత రాజ్యాంగం, ప్రో కబడ్డీ అనే అంశాలపై పోటీలు నిర్వహించారు. ప్రథమ స్థానం చెరుకుపల్లి జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల విద్యార్థులు జి.చైత్ర పౌర్ణమి, పీ షణ్ముఖ సాయి, వై ఋషి శ్రీలు సాధించారు. ద్వితీయ స్థానంలో ఎల్.గణేష్ కుమార్, వి.ఎన్.వి రామకృష్ణ, టి.హేమ కుమార్ నిలవగా, తృతీయ స్థానం జడ్పీహెచ్ఎస్ అడవులదీవి కె.పుష్పహాసిని, ఎమ్.హేమంత్, వి.చందు సాధించారు. ఈ సందర్భంగా విజేతలకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సృజానాత్మక శక్తిని, ప్రతిభా సామర్థ్యాలను గుర్తించడానికి క్విజ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ యాకుబ్, నాయుడు వెంకటేశ్వరరావు, డి.రామకృష్ణ, జి.పుల్లారావు, కే.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రగడ కోటయ్యకు ఘన నివాళి



ప్రగడ కోటయ్యకు నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-రేపల్లె

చేనేత ఉద్యమకారుడు, ప్రజాబంధు ప్రగడ కోటయ్య 29వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా రేపల్లె చేనేత సహకార సంఘం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రేపల్లె చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు పట్టెం శ్రీనివాసరావు మాట్లాడుతూ చేనేతల అభ్యున్నతి కోసం తుదికంటా శ్రమించిన ప్రజాబంధు ప్రగడ కోటయ్య ఆశయాలను భావితరాలకు అందించాలన్నారు. ఒకప్పుడు స్వర్ణయుగాన్ని చూసి, ఒకానొక దశలో కనీవినీ ఎరుగని రీతిలో ఇబ్బందులు ఎదుర్కున్న చేనేత రంగాన్ని తన అలుపెరుగని ఉద్యమాల ద్వారా చేనేత రంగానికి జవసత్వాలూదిన మహానుభావుడు ప్రగడ కోటయ్య అని, వారి అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాలను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రగడ కోటయ్య చేనేత వాణి అనే వారపత్రిక ద్వారా చేనేతల సమస్యలను రాష్ట్రమంతటా వినిపించారని గుర్తుచేశారు. పోరాట స్ఫూర్తితో వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని చేనేతలు ఐక్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమలో రేపల్లె పద్మశాలి సంఘం అధ్యక్షుడు మునగాల నాగేశ్వరావు, జొన్నాదుల నాగరాజు, యంగల సంజీవయ్య, పోలిశెట్టి సంబశివరావు, వంగరకిరణ్, పట్టెం లీలాకృష్ణ, కున్నెర్ల సుబ్బారావు, సంఘ మేనేజరు గొర్రె సాంబశివరావు, పోలిశెట్టి శ్రీనివాసరావు, మాచర్ల పండు, చేనేత నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.



సలగలకు నియామక పత్రం అందజేస్తున్న మంత్రి నారాయణ

బావుడా ఛైర్మన్‌గా సలగల

నియామకపత్రం అందజేసిన మంత్రి నారాయణ

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా బాపట్ల జిల్లా టీడీపీ అధ్యక్షుడు సలగల రాజశేఖర్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ సలగలకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సలగల రాజశేఖర్ బాబు మంత్రి పొంగూరి నారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.

మెరైన్ ఫైబర్ బోటు ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా

నాయుడు గోపాలకృష్ణ



నాయుడు గోపాలకృష్ణ

ప్రజాశక్తి - నిజాంపట్నం

మెరైన్ ఫైబర్ బోటు ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక మంగళవారం జరిగింది. నూతన అధ్యక్షులుగా నాయుడు గోపాలకృష్ణ (గోపి), వైస్ ప్రెసిడెంట్‌గా మోపిదేవి పోతురాజు, సెక్రటరీగా కొల్లాటి శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులుగా నాయుడు భాస్కరరావు, కొక్కిలిగడ్డ శ్రీనివాసరావు, లంకె నాగబాబు, నడకుదిటి శ్రీనివాసరావు, మోపిదేవి వెంకటేశ్వరరావు, చెక్క మురళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నాయుడు గోపి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన బోటు ఓనర్స్ అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మంత్రి అనగాని సత్యప్రసాద్, టీడీపీ నేత శివప్రసాద్ చొరవతో అందేలా కృషి చేస్తానని ఆయన చెప్పారు. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన నాయుడు గోపిని జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య, టీడీపీ నాయకులు కన్నా మీరయ్య, పీతా సాయిబాబా, లంకే మీరయ్య, బోటు ఓనర్స్, మత్స్యకారులు ప్రత్యేకంగా అభినందించారు.



ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న ఎస్ఇ కట్టా వెంకటేశ్వర్లు

పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నగరంలోని పోలీసుక్వార్టర్స్‌లో రూ.1.42 కోట్లతో అదనపు 8 ఎంవిఎ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుచేశారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎస్ఇ కట్టా వెంకటేశ్వర్లు మంగళవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా విద్యుత్ సప్లయ్ సమస్య పరిష్కార మవుతుందన్నారు. కార్యక్రమంలో ఇఇ రఘుబాబు, ఇఇ ఆపరేషన్ మాకినేని హరిబాబు, డిఇఇ కేవీ పాండురంగారావు, జి.వినయ్ కుమార్‌రెడ్డి, తంగా సాంబశివరావు, శివప్రసాద్, వీరాంజనేయులు, రామాంజనేయులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

టూటౌన్ ఎస్ఐ రాజమోహన్‌రావు

ప్రజాశక్తి-మార్కాపురం



మాట్లాడుతున్న ఎస్ఐ రాజమోహన్‌రావు

డ్రగ్స్ రహిత సమాజం కోసం నడుం బిగించాలని, యువత ప్రధాన పాత్ర పోషించాలని మార్కాపురం పట్టణ-2 ఎస్ఐ రాజమోహన్ రావు కోరారు. స్థానిక శ్రీ రెడ్డి మహిళా కళాశాలలో విద్యార్థినులకు సైబర్ నేరాలు, డ్రగ్స్‌తో జరిగే అనర్థాలపై అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎస్ఐ రాజమోహన్‌రావు మాట్లాడారు. ప్రతి ఒక్కరు డ్రగ్స్‌కి దూరంగా ఉండాలని, చెడు అలవాట్లకి బానిసలుగా మారొద్దని హితవు పలికారు. సైబర్ నేరాలకు పాల్పడినా, డ్రగ్స్ తీసుకున్నా ఎలాంటి శిక్షలు అమలులో ఉంటాయో వివరించారు. చదువుకోవాల్సిన వయసులో చదువుకోవాలని సూచించారు.

అర్జీలను నాణ్యతతో పరిష్కరిస్తున్నాం..

కలెక్టర్ జె.వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా



మాట్లాడుతున్న కలెక్టర్ జె.వెంకటమురళి

ప్రజాసమస్యల పరిష్కార వేదికలో నమోదైన అర్జీలను నాణ్యతతో పరిష్కరిస్తున్నామని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. పిజిఆర్ఎస్‌పై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాజధాని నుంచి సిసిఎల్ఏ కమిషనర్ జయలక్ష్మి వీక్షణ సమావేశం మంగళవారం నిర్వహించారు. జిల్లాలో నమోదయ్యే అర్జీల పరిష్కారంపై కమిషనర్‌కు కలెక్టర్ వివరించారు. ప్రజల నుంచి వస్తున్న అర్జీలను తక్షణమే పరిష్కరించడానికి జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తుందని చెప్పారు. అర్జీలు సమర్పించిన తక్షణమే వాటిని పరిశీలించి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రీ సర్వే సాగుతోందని, తద్వారా వచ్చిన అర్జీలను ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేస్తున్నామన్నారు. నిషేదిత భూముల జాబితా నుంచి తొలగించిన భూముల వివరాలను పున: పరిశీలించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను సిసిఎల్ఏ కమిషనర్ జయలక్ష్మి ఆదేశించారు. రీ సర్వే వేగంగా పూర్తి చేయాలన్నారు. నీటి తీరువా పన్నులు వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. వీక్షణ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్‌గౌడ్, బాపట్ల ఆర్డీవో పి.గ్లోరియా, సిపిఒ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

హోం మంత్రి అనితకు ఘన సన్మానం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల



హోం మంత్రి అనితను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత శ్రీశైలం నుంచి రాజధానికి వెళుతున్న సంగతి తెలిసి.. మంగళవారం దోర్నాలలోని అటవీ శాఖ చెక్‌పోస్టు వద్ద టిడిపి నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా చట్టం తన పని తాను చేస్తుందని తెలిపారు. ప్రతి ఎన్నికల్లో టిడిపి గెలుపొందేలా కృషి చేయాలన్నారు. కష్టపడి పని చేసే వారికి పార్టీ తప్పనిసరిగా గుర్తుంచుకుంటుందన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జునరెడ్డి, నాయకులు భట్టు సుధాకర్‌రెడికడ, చంటి, సమ్మద్ బాషా, తాతిరెడ్డి, కటికల దానం, రాజేంద్ర, దర్శనం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



సెమీ క్రిస్మస్ వేడుకల్లో మహిళలు, చిన్నారులు

సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలో సెమీ క్రిస్మస్ వేడుకలు మొదలయ్యాయి. పట్టణంలోని ఎబిఎం కాంపౌండ్‌లో గల 'తెలుగు బాప్టిస్ట్ టౌన్ చర్చి'లో సెమీ క్రిస్మస్ వేడుకలను సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ పులుకూరి అమత్ తేజ్ వాక్య సందేశం అందించారు. అనంతరం సండే స్కూల్ విద్యార్థులు చేసిన ప్రదర్శనలు అలరించాయి. అనంతరం చర్చి కమిటీ సభ్యులు సెమీ క్రిస్మస్ కేకును కట్ చేశారు. క్యాండిలైట్ సర్వీస్ జరిపించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు దేవరకొండ శామ్యూల్, ఉపాధ్యక్షులు కంభం తహశీల్దారు విడుదల కిరణ్, కార్యదర్శి పులుకూరి జయరావు, కోశాధికారి సి.రామస్వామి, కమిటీ సభ్యులు పోలయ్య, ఆర్థర్, శరణ్ కుమార్, సతీష్, ప్రదీప్, విజయ్ కుమారి, సుజాత, సండే స్కూల్ సూపరింటెండెంట్ గంగాభవాని, యూత్ డైరెక్టర్ సౌమ్య, స్త్రీల సమాజం అధ్యక్షురాలు సలోమి ప్రసాద్, కోయర్ డైరెక్టర్ వరప్రసాద్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కటకానిపల్లిలో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండలంలోని కటకానిపల్లి, రామచంద్రకోట గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. సాగు చేసిన మినుము, మిరప పంటలను సందర్శించారు. మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మినుము పంటలో సస్య రక్షణ చర్యలు గురించి వివరించారు. మిరప పంట లో కొమ్మ ఎండు తెగులును గుర్తించారు. తెగులు నివారణకు కాపర్ ఆక్సిక్లోరైడ్ మూడు గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో చైతన్య కుమార్, విహెచ్ఏ శ్వేత, రైతులు పాల్గొన్నారు.

పుల్లలచెరువు: పుల్లలచెరువు మండలంలోని ఎంద్రపల్లి, పెద్ద పిఆర్సి తాండ గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి సర్పంచ్ లక్ష్మీ నరసమ్మ అధ్యక్షత వహించారు. వ్యవసాయ అధికారి పి.నిర్మలాదేవి మాట్లాడుతూ ప్రస్తుతం రైతులందరూ తమ రబీ పంటలకు పసల బీమా యోజన కింద తమ పేర్లను పోర్టల్‌లో నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రామయ్య ,రాంబాబు, అనిత కృష్ణ, రాజశేఖర్ నాయక్, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

దోర్నాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు హ్యాండ్సఫ్ కంపాసన్ ప్రాజెక్టు డైరెక్టర్ ఆనంద్ బెంజిమెన్ ఆధ్వర్యంలో 'మీకు తెలుసా హెచ్ఐవి గురించి..' అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రాజెక్ట్ మేనేజర్ విజయకుమారి మాట్లాడుతూ హెచ్ఐవి వస్తే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయాలపై వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సొంటి నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు, హెచ్ఓసి సిబ్బంది ఓఆర్ డబ్ల్యు రేణుక దేవి, రాణి, భవాని, పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అమలు చేయాలని ధర్నా

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

అర్హత ఉన్న ప్రతి వికలాంగుడికీ సింగిల్ రేషన్ కార్డు మంజూరు చేయాలని, ప్రభుత్వ బంజర్ భూమి పంపిణీలో తొలి ప్రాధాన్యత ఇవ్వాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో యర్రగొండపాలెం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా మంగళవారం నిర్వహించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు గుమ్మా రాజయ్య ఆధ్వర్యంలో తహశీల్దార్ ఏ బాలకిశోర్‌కి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు పోలేపల్లి పెద్ద పాలంకయ్య, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కనమాల కోటేశ్వరరావు, గౌరవాధ్యక్షులు చేదురి సుధాకర్ పాల్గొన్నారు.

రాజ్యాంగం గొప్పతనాన్ని తెలియజేసేందుకే..

- రాజ్యాంగ ఆమోద దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యమదే..

- కలెక్టర్ ఏ.తమీమ్‌అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్



ఒంగోలులో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్, జేసీ...,



బాపట్లలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ గొప్పతనాన్ని ప్రతి ఒక్కరి కి తెలియాలన్న ఉద్దేశంతో 2015 నుంచి నవంబర్ 26న రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఉదయం ఒంగోలు నగరంలోని హెచ్.సి.ఎం సెంటర్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్ ఏ.తమీమ్‌అన్సారియా, సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయకుమార్‌తో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పౌరుడూ రాజ్యాంగం గొప్పతనాన్ని తెలుసుకోవడమే రాజ్యాంగ ఆమోద దినోత్సవ ముఖ్య ఉద్దేశమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని అధికారంగా జరుపుతున్నాయన్నారు. సంతనూతలపాడు శాసన సభ్యులు బిఎన్ విజయకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అనంతరం నగరంలోని హెూటల్ కోలాస్ సెంటర్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎస్‌సి కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్, సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మా నాయక్, ఒంగోలు కార్పొరేషన్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, వివిధ దళిత సంఘాల నాయకులు, నీలం నాగేంద్రరావు, బిళ్ళా చెన్నయ్య, బిళ్ళా వసంతరావు, దారా అంజయ్య, కాకుమాని రవి, ఎస్‌టి నాయకులు గంటా సుబ్బారావు పాల్గొన్నారు.

డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కి ఘన నివాళి

భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, సంయుక్త కలెక్టర్ ఆర్ గోపాల కృష్ణ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఒంగోలు కలెక్టరేట్ లోని మీకోసం సమావేశ మందిరంలో మంగళవారం ఉదయం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ఉద్యోగులతో రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లోకేశ్వర రావు, శ్రీ వరకుమార్ కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

మనది గొప్ప రాజ్యాంగం

బాపట్ల జిల్లా: భిన్న కులాలు, మతాలు, రాజకీయాలను జాతీయ భావంతో ఐక్యం చేసిన అతి గొప్ప రాజ్యాంగం భారత్‌దేనని బాపట్ల కలెక్టర్ జె వెంకట మురళి పేర్కొన్నారు. వెనుకబడిన సామాజిక వర్గాల ఆర్థిక, సామాజిక, రాజకీయాలలో సమానత్వానికి ప్రజాస్వామ్యం సంరక్షణగా రాజ్యాంగం నిలిచిందని కలెక్టర్ తెలిపారు. 75వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. పిజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పుష్ప మాలలతో ఘనంగా నివాళులర్పించారు. రాజ్యాంగ ఆమోద దినోత్సవంలో భాగంగా బాపట్ల పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యార్థులతో మానవహారం నిర్మించారు.కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, జిల్లా అధికారులు, ఎస్సీ సంఘం నాయకులు, చారువాక, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో..

బాపట్ల జిల్లా: జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని బాపట్ల జిల్లా పోలీస్ అధికారులు ఘనంగా నిర్వహించారు. అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, పోలీస్ అధికారులు భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏ.ఓ వి.శ్రీనివాసరావు, ఆర్.ఐ లు మౌలుద్దీన్, శ్రీనివాసరావు, శ్రీకాంత్, ఇతర పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవం



వినతిపత్రం అందజేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

ఐక్య పోరాటాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయని ఎఐటియుసి, సిఐటియు నాయకులు బండారు శ్రీనివాస రావు, జి. సుధాకర్ అన్నారు. జాతీయ రైతు సంఘాలు, కేంద్ర కార్మిక సంఘాల సంయుక్త పిలుపు మేరకు దేశ వ్యాప్త ఆందోళన కార్యక్రమాలలో భాగంగా సిఐటియు, ఎఐటియుసి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం భట్టిప్రోలు మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పెట్టుబడిదారీ ఆర్థిక విధానాలకు వత్తాసు పలుకుతూ ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తోం దన్నారు. రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ చేనేత కార్మిక సంఘం (ఎఐటియుసి) రాష్ట్ర సమితి సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా కార్యదర్శి మురుగుడు సత్యనారా యణ, ప్రజా సంఘాల నాయకులు జి.నాగరాజు, ఎ.శ్రీనివాస రావు, బండారు శ్రీనివాసరావు, కె.వీర మోహన్ రావు, వి.శ్రీనివాసరావు, ఎస్.గోపాలరావు, విష్ణుమొలకల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చెరుకుపల్లి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ఉద్యోగ, కర్షక, రైతాంగ వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు చెరుకుపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఏఐటీయూసీ, ఐఎఫ్‌టియు న్యూ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘ రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టిముక్కల బాలాజీ, ఐఎఫ్‌టియు న్యూ నాయకులు మద్రివాడ వెంకట రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ కార్పొరేట్ వ్యవస్థలకు పట్టం కడుతున్నాయ న్నారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కౌతరపు సీతారామయ్య, కౌతరపు రామకృష్ణ, దొంతు శ్రీనివాసరావు, బండారు శ్రీనివాసరావు, వి.శ్రీనివాసరావు, కె.శివరామకృష్ణ పాల్గొన్నారు.

మహిళ మృతి

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

పురుగు మందు తాగి వైద్యశాలలో చికిత్స పొందుతూ ఒక మహిళ మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి జరిగింది. ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల మేరకు.. ఈదుమూడి గ్రామానికి చెందిన కొండ్రగుంట రాజశేఖర్, జోష్ణ దంపతులు హైదరాబాదులో నివాసం ఉంటున్నారు. ఆరు నెలల క్రితం స్వగ్రామానికి వచ్చారు. హైదరాబాదు లో ఉన్నప్పుడు జోష్ణకు పక్కింటి వాళ్ళ అమ్మాయితో స్నేహబంధం ఏర్పడిందింది. ఈ నేపథ్యంలో తన స్నేహితురాలు పలుకారణాలతో చనిపోయిందని తెలుసుకొని మనస్థాపానికి గురై పదేపదే గుర్తుకు రావడంతో జోష్ణ ఆదివారం రాత్రి గడ్డి మందు త్రాగడంతో బంధువులు ఆస్పత్రికి తరలించారు. దీంతో కిమ్స్‌లో చికిత్స పొందుతూ సోమవారం అర్ధరాత్రి మృతి చెందడంతో ఎఎస్ఐ సుబ్బారావు, తహశీల్దార్ కె.ప్రవీణ్ కుమార్ సంఘటనా స్దలాన్ని పరిశీలించి ఒంగోలు జిజిహెచ్‌లో పంచనామా నిర్వహించినట్లు ఎస్ఐ తెలిపారు.

దర్శి గురుకుల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-దర్శి

తిరుపతి జిల్లా కోట డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాలుర గురుకులంలో ఈ నెల 20,21,22వ తేదీలలో జరిగిన మూడో జోనల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో దర్శి గురుకుల పాంశాల, కళాశాల విద్యార్థులు పాల్గొని అద్భుతమైన ప్రతిభ కనబరచారు. స్కూల్ విద్యార్థులు వాలీబాల్‌లో విన్నర్‌గా, కాలేజీ విద్యార్థులు వాలీ బాల్‌లో రన్నర్‌గా నిలిచారు. ఈ సందర్భంగా దర్శి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాలలో మంగళవారం విజేతలైన విద్యార్థులను ప్రిన్సిపాల్ ఎస్ మాధవరావు, వైస్ ప్రిన్సిపాల్ కె రాజశేఖర్, పిడి ఆదిశేషు, పిఇటి బొడ్డు సుబ్బారావులను అభినందించారు.

అంబేద్కర్‌కు నివాళులర్పించిన అధికారులు, నాయకులు

ప్రజాశక్తి - రేపల్లె

రేపల్లె తాలూకా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సమైక్య, ప్రజా సంఘాలు, న్యాయవాదులు, జై భీమ్ పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని తాలూకా ఆఫీసు ఎదురుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్.శ్రీనివాసరావు, నాగమల్లేశ్వరరావు, దాసరి అమర్నాథ్, సిహెచ్ లక్ష్మణరావు, వాగోలు బాబురావు, కె.శ్రీనివాసరావు, బేతాళ వీరయ్య, కంచర్ల వెంకటరావు, న్యాయవాది ప్రతాప్, రమేష్, రామ్ జి, విజయ కుమారి, జల్లు కుటుంబరావు, శీలం సాంబయ్య, సాల్మన్ రాజు, మునిపల్లి సుబ్బయ్య, ఉప్పాల శ్రీనివాసరావు, కృష్ణ రామ్, ఆర్.వి కాళేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి : బంగ్లా రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్ బాబు, అద్దంకి అభివృద్ధి కమిటీ చైర్మన్ మనం త్రిమూర్తులు, చెన్నుపల్లి నాగేశ్వరరావు, అంకం నాగరాజు, రమేష్ బాబు, చెన్నుపల్లి వెంకటేశ్వర్లు, సంధిరెడ్డి శ్రీనివాస్ రావు, చారిత్రక పరిశోధకులు జ్యోతి చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు. జడ్పీ ఉన్నత పాఠశాల, బొమ్మనంపాడులో జరిగిన కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాసమూర్తి, అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, డాక్టర్ దేవపాలన, జ్యోతి చంద్రమౌళి, సందిరెడ్డి శ్రీనివాస రావు, తాళ్లూరి బాబురావు, చిన్ని మురళీకృష్ణ, అళహరి హరిప్రసాద్, మన్నం త్రిమూర్తులు, నాగయ్య పాల్గొన్నారు.

సంతమాగులూరు: సంతమాగులూరు ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి ఎంపీపీ వై ఎలమంద, ఎంపీడీవో జ్యోతిర్మయి, తహశీల్దార్ కె.రవిబాబు పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

యద్దనపూడి: ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో మహ్మద్ అఖిబ్ జావేద్, ఏవో లక్ష్మి నారాయణ, ఎన్‌ఆర్‌ఇజిఎస్ సిబ్బంది లక్ష్మణ్ కుమార్, చిట్టి బాబు, షాలిని, చంద్రహాస్, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు. చింతపల్లిపాడులో జరిగిన కార్యక్రమంలో ఎస్ఐ రత్న కుమారి అంబేద్కర్‌కు నివాళి అర్పించారు.



రేపల్లెలో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

పంగులూరు: పంగులూరు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గుడిపూడి నాగేంద్రమ్మ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాంబాబు, నాయకులు రమేష్ బాబు, గుడిపూడి రామారావు పాల్గొన్నారు.

చెరుకుపల్లి: ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ సేవా నాయక్, హౌసింగ్ ఏఈ సుబ్రహ్మణ్యేశ్వర రావు పాల్గొన్నారు.

మేదరమెట్ల: మేదరమెట్ల ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అద్దంకి రూరల్ సిఐ మల్లికార్జునరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.పోతురాజు, పి.ప్రసాద్ పాల్గొన్నారు. పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. కొరిసపాడులోని అంబేద్కర్ నగర్‌లో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తహశీల్దార్ జిబి సుబ్బారెడ్డి డిబిఆర్‌సి రీజనల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు డీటీ మెహతాజ్ పాల్గొన్నారు.

బాపట్ల: బాపట్ల ఎంపీడీవో కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి గుంటూరు జడ్పీ సీఈవో వి.జ్యోతిబసు పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.బాబురావు, కార్యాలయ పరిపాలన అధికారి కె.లావణ్య , ఎంఆర్‌సి శశికిరణ్, నాగేశ్వర నాయక్ పాల్గొన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల అసోసియేట్ డీన్ డా.డి.డి.స్మిత్, ఎన్.ఎస్.ఎస్.అధికారులు పాల్గొన్నారు.

ఇంకొల్లు: ఇంకొల్లు మండలంలోని ఇడుపులపాడులో స్కూల్ ప్రధానోపాధ్యాయులు పిడపర్తి పేదిరెడ్డి అంబేద్కర్ యొక్క ఆశయాలను విద్యార్థులు తెలుసుకో వలసిన అవసరం భవిష్యత్తులో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేటపాలెం: ఎంపీడీవో కార్యాలయంలో గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ మస్తాన్, శ్రీధర్, జూనియర్ అసిస్టెంట్ సుధీర్, టైపిస్టు ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు. పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఏపీ బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ శనగపల్లి కృష్ణ మోహన్ , చలువాది బద్రి నారాయణ, వల్లంపట్ల మురళి కృష్ణమూర్తి, వంకా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వేమూరు: భారత దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన పవిత్ర గ్రంథం మన రాజ్యాంగమని వేమూరు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు అన్నారు. మంగళవారం ఆయన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

భట్టిప్రోలు: భట్టిప్రోలు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ డివి లలిత కుమారి, జడ్పీటిసి తిరువీధుల ఉదయ్ భాస్కరి, మండల పరిపాలన అధికారి జలజ, మండల సమైక్య సభ్యులు రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేశ్వరరావు, బాలాజీ, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

'మీకోసం' అర్జీల పరిష్కార బాధ్యత

సబ్ కలెక్టర్, ఆర్డీవోలదే: కలెక్టర్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

తమ డివిజన్లలోని మీకోసం అర్జీలు పరిష్కారమవుతున్న తీరుకు సంబం ధిత సబ్ కలెక్టర్, ఆర్డీవోలే బాధ్యులని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. అర్జీలను కిందిస్థాయి అధికా రులు పరిష్కరిస్తున్న విధానాన్ని ప్రతిరోజూ పర్యవేక్షించాలని వారిని ఆమె ఆదేశించారు. మంగళవారం ప్రకాశం భవనం నుంచి సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, మండలస్థాయి అధికారులతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మీకోసం అర్జీల పరిష్కారము, కోర్టు కేసులు, పొలాలకు నీటిపన్ను యాప్ నిర్వహణ, తదితర అంశాలపై సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణతో కలిసి ఆమె సమీక్షిం చారు. ఆయా అంశాలలోని పురోగతిని పరిశీలించి కలెక్టర్ పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీకోసం అర్జీల పరి ష్కారాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పర్యవేక్షిస్తు న్నట్లు తెలిపారు. గ్రామస్థాయి సిబ్బంది ఇచ్చిన నివేదికలను తహశీల్దార్లు, మండలస్థాయి నుంచి వచ్చిన నివేదికలను సబ్ కలెక్టర్, ఆర్డీవోలు క్షుణ్ణం గా పరిశీలించకుండా యధాతథంగా ఆమోదించ రాదని ఆమె సూచించారు. మీకోసం అర్జీలలో దాదాపు 90 శాతం రెవెన్యూ సమస్యలే ఉండటం తో ఆయా అర్జీలలో ప్రస్తావించిన సమస్య తీవ్ర తను బట్టి అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని పరిశీలించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీలను నిర్దిష్ట గడువులోపే పరిష్కరించి తగిన ఎండార్స్‌మెంట్ ఇవ్వాలని తెలిపారు. గడువు వరకు వేచిచూడకుండా అర్జీ వచ్చిన రెండు రోజులలోనే వాటిని పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. కోర్టు కేసులకు సంబంధించిన వకాలత్, కౌంటర్, రివ్యూ పిటిషన్లను సకాలంలో దాఖలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆయా విషయాలలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలస్థాయి అధికారులు చేసిన తప్పులకు తాను కోర్టుకు సమాధానం చెప్పాల్సి వస్తుందని ఆమె తెలిపారు.



మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఫిర్యాదులు క్షుణ్ణంగా పరిశీలించాలి

ఇటీవల నిర్వహించిన గ్రామసభలలో సర్వే, రెవెన్యూ అంశాలపై వచ్చిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించాలని, వాటికి సంబంధించిన డేటా పకడ్బందీగా నిర్వహించాలని సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ తెలిపారు. ఈ అర్జీలను పరిష్కరించిన వివరాలను సర్వే శాఖ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలా, లేదా "మీకోసం" సైట్‌లోనా అనే విషయంపై త్వరలో స్పష్టత ఇస్తామన్నారు. పొలాలకు వాటర్ టాక్స్ మాడ్యూల్ నిర్వహణపైనా అవగాహన కలిగి ఉండాలన్నారు. సాగునీటి సంఘాలకు ఎన్నికల నేపథ్యంలో స్థానిక పరిస్థితులను ఏవిధంగా పరిగణనలోకి తీసుకోవాలి, ఆ వివరాలను ఏ విధంగా అప్‌లోడ్ చేయాలి వంటి అంశాలను ఆయన వివరించారు. కార్యక్రమంలో డిఆర్ఓ బి.చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, లోకేశ్వరరావు, సర్వే శాఖ సహాయ సంచాలకులు గౌస్ బాషా, కలెక్టరేట్‌లోని వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

కాలువలో డ్రైనేజీ నీరు చేరకుండా చర్యలు

ప్రజాశక్తి-వేమూరు

పంట కాలువలో డ్రైనేజీ నీరు కలవకుండా చర్యలు తీసుకోవాలని కారుమూరువారిపాలెం సర్పంచి సుబ్బారెడ్డి కలెక్టర్‌కు విన్నవించారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ సూపరింటెండెంట్ ఇంజినీర్ పి. వెంకటరత్నం, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీనివాసరావులు డ్రైనేజీ కాలువలను పరిశీలించారు. చుండూరు మండలంలోని ఆలపాడు గ్రామంలోని కాలువలకు స్థానికంగా ఉన్న ఆలపాడు, కార్మూరువారిపాలెం, మండూరు గ్రామాల్లోని డ్రైనేజీ నీరు చేరుతుండటంతో పంటలు ఎండుతున్నాయని ఈ సందర్భంగా రైతులు తెలిపారు. డ్రైనేజీ నీటి వలన ఎండిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైనేజీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, నిధులు కూడా మంజూరయ్యాయని, సమస్య పరిష్కరిస్తామని రైతులకు తెలియజేశారు.

వికలాంగ విద్యార్థుల అలవెన్స్‌లకు రూ.16.75 కోట్లు

సమగ్ర శిక్ష రాష్ట్ర అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ రవీంద్రనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

రాష్ట్రంలో ఉన్న దివ్యాంగ విద్యార్థుల అలవెన్స్‌ల కోసం రూ.16.75 కోట్లు విడుదల చేసినట్లు సమగ్ర శిక్ష రాష్ట్ర అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ కే రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం సిఎస్ పురంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 26 జిల్లాలలోని దివ్యాంగ విద్యార్థుల రవాణా భత్యంగా రూ.4.72 కోట్లు, ఎస్కార్ట్ అలవెన్స్‌గా రూ.3.91 కోట్లు, స్టైపెండ్‌గా రూ.6.11 కోట్లు, ఇంటిదగ్గర విద్య కోసం రూ.2 కోట్ల నిధులను సమగ్ర శిక్ష నుంచి విడుదల చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలోని భవిత కేంద్రాల పనితీరును మరింత మెరుగుపరిచేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఉన్నత పాఠశాలల విద్యార్థుల రవాణా భత్యంగా రూ.13.53 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు. 1 కిలోమీటర్ పరిధిలో ప్రాథమిక పాఠశాల, 3 కిలోమీటర్ల లోపల ప్రాథమికోన్నత పాఠశాల, 5 కిలోమీటర్ల లోపల ఉన్నత పాఠశాల లేని చోట్ల విద్యార్థులకు సంవత్సరానికి రూ.6,000 వంతున రవాణా భత్యం చెల్లిస్తామని చెప్పారు. బడి బయట ఉన్న పిల్లలను పాఠశాలల్లో నమోదయ్యేలా చూడాలని, అవసరమైన చోట్ల రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్, శిక్షణ కేంద్రాలు, సీజనల్ హాస్టళ్లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 రాజాల కొండారెడ్డి ఉన్నారు.

ప్రజాశక్తి
7
బుధవారం 27 నవంబర్ 2024

ఖరీఫ్‌కు సాగు నీరందిస్తాం

వెల్లటూరు ఛానల్ అక్విడెక్టును పరిశీలించిన అధికారులు

రబీకి సాగునీటిపై రైతుల్లో ఆందోళన

ప్రజాశక్తి-భట్టిప్రోలు

భట్టిప్రోలు మెయిన్ డ్రైన్‌పై ఉన్న వెల్లటూరు ఛానల్ అక్విడెక్ట్ విరిగిపోయిన దృష్ట్యా ప్రస్తుతం లేత దశలో ఉన్న వరిపైరుకు నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కృష్ణా డెల్టా చీఫ్ ఇంజనీర్ బి.రాంబాబు తెలిపారు. గత నాలుగు రోజుల క్రితం ఈ అక్విడెక్ట్ విరిగిపోవడంతో ఈ ఛానల్‌కు సాగునీటిని నిలుపుదల చేశారు. వెల్లటూరు నుంచి ప్రారంభమైన ఈ ఛానల్ నుంచి బట్టిప్రోలు, చెరుకుపల్లి, నగరం, నిజాంపట్నం మండలాల్లో పలు గ్రామాలకు సాగునీరు విడుదలవుతోంది. దిగువ ప్రాంతంలో ఉన్న పొలాలు ప్రస్తుతం లేత దశలో ఉండి పాలుపోసుకునే స్థాయిలో ఉండగా వాటికి సాగునీరు అవసరమై ఉందని పలువురు రైతులు సీఈ దృష్టికి తీసుకొచ్చారు. ఖరీఫ్ సీజన్ వరకు దెబ్బతిన్న ప్రాంతంలో ఏదో విధంగా తాత్కాలిక మరమ్మతులు చేసి నీరు అందిస్తామన్నారు. కానీ రబీ సీజలకు సాగునీరు ప్రశ్నార్ధకమేనని ఆయన వ్యాఖ్యానించారు. ఈ అక్విడెక్ట్‌ను పూర్తిగా తొలగించి దాని స్థానంలో నూతనంగా నిర్మించాల్సి ఉన్నందున రబీ సీజన్‌కు నీరు అందించే విషయమై పునరాలోచవలసి ఉందన్నారు.



విరిగిపోయిన అక్విడెక్టును పరిశీలిస్తున్న ఇంజినీరింగ్ అధికారులు

రైతులకు న్యాయం చేయాలి

ఖరీఫ్ సీజన్ ఆరంభంలోనే అధిక వర్షాలకు సాగుచేసిన వరి పంట ఒకటికి రెండుసార్లు దెబ్బతిని రైతుల నష్టపోయారని, రబీ సీజన్‌లో సాగునీరు విడుదల వుతుందని దానికి అనుగుణంగా అపరాలు, మొక్కజొన్న సాగు చేసేందుకు రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారని, అలాంటి పరిస్థితుల్లో రైతులకు ఎలా న్యాయం చేస్తారని సిపిఎం మండల కార్యదర్శి జి.సుధాకర్ చీఫ్ ఇంజనీర్లును ప్రశ్నించారు. అక్విడెక్టు విరిగిపోయిన దృష్ట్యా రబీకి సాగునీరు అందించే విషయంపై రైతులకు మీరు అందించే సమాచారాన్ని బట్టి సిద్ధపడ తారని ఆ విధంగా రైతులకు సూచనలు, సలహాలు అందించాలని సుధాకర్ కోరారు. వర్షాలకు దెబ్బతిన్న పొలాల్లో వేద పద్ధతిలో రైతులు అపరాలు సాగు చేస్తున్నారని దీనికి ఒక ఆరు తడైనా అందించాల్సి ఉందన్నారు. సుధాకర్ అడిగిన ప్రశ్నకు సీఈ సమాధానమిస్తూ ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ చివరి దశలో ఉన్నందున దీనికి సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. దీనికి చేసే ఏర్పాటు అనుకూలంగా ఉంటే దానిని బట్టి రబీకి నీరు అందించగలమా లేదా అనేది చూడాల్సి ఉందన్నారు. ఈయన వెంట ఎస్ఈ వెంకటరత్నం, డిఈ దీనదయాళ్, ఏఈ సువర్చల నాయకులు వై.కరుణా శ్రీనివాసరావు, మోటూరు పుణ్య శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

'పొలం పిలుస్తోంది'లో ఏడీఏ మోహన్‌రావు

ప్రజాశక్తి - పర్చూరు

పొగాకు పంటకు ప్రత్యామ్మయ్యంగా శనగ, మినుములు, పెసలు, మొక్కజొన్న, జొన్న పంటలు సాగుచేయాలని ఏడీఏ మోహనరావు అన్నారు. మంగళవారం కొమర్నెనివారపాలెం, నాగులపాలెం గ్రామాలలో ఏవో పర్చూరు రామ్మోహనరెడ్డి అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ మోహన రావు మాట్లాడుతూ పొగాకు పంట ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయడం వల్ల ఆరోగ్యం మీద ప్రభావం చూపుతుందని తెలిపారు. అధిక విస్తీర్ణంలో వేయటం వలన, కొనుగోళ్లు చేయటం కష్టమవుతుందని, ఒక్కొక్క సారి మార్కెట్లో పొగాకు ధర తగ్గుతుందని చెప్పారు. తద్వారా రైతులు నష్టపోతారని తెలిపారు. ఏవో రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ శనగలో వచ్చే ఎండు తెగుళ్ల, వేరుకుళ్ళు, కుంకుమ తెగుళ్ల రాకుండా తెసుకోవాలసిన జాగ్రత్తలు వివరించారు.

అద్దంకి: పంటల బీమా కోసం డిసెంబర్ 15వ తేదీ వరకు ప్రీమియం చెల్లించవచ్చని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ అన్నారు. మండలంలోని వెంపరాల, చక్రాయ పాలెం గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరికి ఎకరాకు రూ.126, మొక్కజొన్నకు రూ.105, శనగ పంటకు రూ.84 చెల్లించాలని తెలిపారు. వాయుగుండం కారణంగా పగలు ఉష్ణోగ్రతలు తగ్గడం వలన వరిలో దోమ పోటు, అగ్గితెగులు వచ్చే అవకాశం ఉందని రైతులు



మిరప పంటను పరిశీలిస్తున్న అధికారులు

సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శేషయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి రేణుక, సయింపు సురేష్, రాయుడు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వేటపాలెం: వేటపాలెం మండలంలోని దేశాయిపేట-3, పాపాయపాలెం రైతు సేవా కేంద్రాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొగాకు, మొక్కజొన్నలో సమగ్ర ఎరువుల యాజమాన్యం కింద భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువుల వాడాలని, రసాయ ఎరువులు వాడకుండా పరిమితిగా వాడాలని వ్యవసాయాధికారులు సూచించారు. మొక్కజొన్న పంటలను ఆశించే కత్తెర పురుగులను తవుడు, బెల్లం మరియు క్లోరిపైరిఫోస్‌ను మిశ్రమంగా కలిపి మొవ్వలో వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కాశీ విశ్వనాథ్, జస్వంత్, గ్రామ వ్యవసాయ సహాయకులు పి.వినయ్ కుమార్, రుఫియా, మనీషా, సెరెనారాజ్, రైతులు పాల్గొన్నారు.

ఇంకొల్లు: ఇంకొల్లు మండలంలోని, వంకాయలపాడు, దుద్దుకూరు గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి పి.వేణుగోపాల్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీలో వేసిన పంటలకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో నమోదు చేసుకోవాలన్నారు. పొగాకు పంటను తగ్గించి ప్రత్యమ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని తెలిపారు. శనగ, మొక్కజొన్న పంటలు వేసేటప్పుడు విధిగా వితనశుద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

వేమూరు: విత్తనాల ఎంపికలో మెలకువలు పాటించాలని బాపట్ల వ్యవసాయ సహాయ సంచాలకులు ఏ.లక్ష్మి సూచించారు. అమృతలూరు మండలంలోని తురుమెళ్ళ, ఇంటూరు గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి లోకేశ్వరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి లక్ష్మీ మాట్లాడుతూ రైతులు రబీ సీజన్‌కు తమ పంటలకు బీమా చేయించుకోవాలన్నారు. డిసెంబర్ 15వ తేదీ వరకు ఈ నమోదు ప్రక్రియ కొనసాగుతుందన్నారు.

వేమూరు మండలంలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో బాపట్ల వ్యవసాయ సంచాలకులు సయ్యద్ అక్తర్ హుస్సేన్ పాల్గొని రైతులకు తగ్గిన సలహాలు సూచనలు అందించారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేసిన వరి పంటను దళారుల బారిన పడకుండా ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు విక్రయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సిహెచ్ సునీత ఎంపీఈవోలు, విఏఏలు పాల్గొన్నారు.

నేడు వైసిపి కార్యకర్తల సమావేశం

ప్రజాశక్తి-దర్శి

వైసిపి దర్శి నియోజకవర్గ కార్యకర్తల సమావేశం బుధవారం ఉదయం 10 గంటలకు స్థానిక పార్టీ కార్యాలయంలో జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి, ప్రకాశం జిల్లా పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు, ఒంగోలు పార్లమెంట్ ఇన్‌చార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో దర్శి నియోజకవర్గంలో నూతన పార్టీ కమిటీలు, మండల కమిటీ, గ్రామ కమిటీల నిర్మాణం గురించి చర్చిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలే లక్ష్యం

ఎస్‌బిఐ అమరావతి సర్కిల్ డిజిఎం మన్మయ్ పండాబ్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్



మాట్లాడుతున్న మన్మయ్ పండాబ్

ఖాతాదారులకు మెరుగైన రక్షణతో కూడిన సేవలు అందించడమే తమ లక్ష్యమని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అమరావతి సర్కిల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ మన్మయ్ పండాబ్ తెలిపారు. ఎస్‌బిఐ ఒంగోలు రీజనల్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం స్థానిక ఎన్టీఆర్ కళాక్షేత్రంలో నిర్వహించిన టౌన్ హాల్ మీటింగ్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఒంగోలు రీజనల్ మేనేజర్ ఎస్.గున్నేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో బ్యాంక్ ఖాతాదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అమరావతి సర్కిల్ డిజిఎం మన్మయ్ పండాబ్ మాట్లాడుతూ, మారుతున్న కాలంతో పాటు బ్యాంక్ కూడా అందుబాటులోనికి వచ్చిన అన్ని రకాల ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ ఖాతాదారులకు సంతృప్తికరమైర సేవలు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్.ఏ.సి.పి.సి. అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పి.టి వెంకట్రావు, చీఫ్ మేనేజర్లు కె.హారతి, ఎల్‌పివి నాగేశ్వరావు, వేదం రాజేష్ బాబు, హెచ్‌ఆర్ మేనేజర్ ఏఎన్‌విఎస్ నళినీకాంత్, ఆర్‌ఒబి సూపర్ వైజింగ్ ఛానల్ మేనేజర్ కె.జానకిరామయ్య, స్థానిక చీఫ్ మేనేజర్లు, బ్రాంచి మేనేజర్లు పాల్గొన్నారు.



ఆధారాలు సేకరిస్తున్న పోలీసులు

మోటార్ల దుకాణంలో చోరీ

రూ.15.35 లక్షల నగదు అపహరణ

ప్రజాశక్తి-అద్దంకి

అద్దంకి పట్టణంలోని పోతురాజు గండి సమీపంలోని శ్రీరామ్ ఏజెన్సీ దుకాణంలో దుకాణంలో సోమవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. దుకాణంలో చొరబడి బీరువా పగులకొట్టి అందులోని రూ.15.35 లక్షల నగదును అపహరించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. దుకాణం యజమాని మేడగం గోపాల్ రెడ్డి మంగవారం ఉదయం దుకాణం షట్టర్ తీయగా దుకాణంలోని వస్తువులు చిందర, వందరగా పడివున్నాయి. లోపల ఉన్న బీరువా దగ్గరకు వెళ్లి చూడగా దానిలోని నగదు లేనట్లుగా గుర్తించి వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాడు. పట్టణ సీఐ పి.కృష్ణయ్య సిబ్బందితో వచ్చి దుకాణాన్ని పరిశీలించారు. మరింత లోతుగా దర్యాప్తు కోసం ఘటనా స్థలంలో వివరాలను సేకరించారు. ఒంగోలు నుంచి క్లూస్ టీం రప్పించి వేలిముద్రలు సేకరించారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-వేటపాలెం

మండల పరిధిలోని రామన్నపేట పంచాయతీ, కొత్త కాల్వ బ్రిడ్జి వద్ద అక్రమంగా మద్యం విక్రయిస్తున్న గోవిందుల శ్రీకాంత్‌ను మంగళవారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ మీసాల వెంకటేశ్వర్లు తెలిపారు. నిందితుడి వద్ద నుంచి 8 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-వేటపాలెం

మండల పరిధిలోని చల్లారెడ్డి పాలెం పంచాయతీ, చేనేత పూరి కాలనీలో పేకాట ఆడతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ మీసాల వెంకటేశ్వర్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.700 నగదును స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.



మాట్లాడుతున్న ఏజీపీ యారమోతు రమేష్

హెచ్‌ఐవీ నివారణపై అవగాహన

ప్రజాశక్తి-మేదరమెట్ల

కొరిశపాడు మండల పరిషత్ కార్యాలయంలో హెల్ప్ సంస్థ ఆధ్వర్యంలో హెచ్‌ఐవీ నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజీపీ యారమోతు రమేష్ బాబు మాట్లాడుతూ ఎయిడ్స్, హెచ్‌ఐవీ రోగులను కూడా మనలో కలుపుకుంటూ వారి పట్ల వివక్షత చూపించకుండా ఉండాలన్నారు. తహశీల్దార్ జివి సుబ్బారెడ్డి మాట్లాడుతూ హెచ్‌ఐవీ రోగం కాదని, వారిని సహృదయ భావంతో చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బి.వి.విద్యాసాగర్, కె.దుర్గా, కృష్ణవేణి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాగుంట సుబ్బరామిరెడ్డికి ఘన నివాళి


మాగుంట సుబ్బరామిరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మాజీ ఎంపీ, కీర్తిశేషులు మాగుంట సుబ్బరామరెడ్డి 77వ జయంతి వేడుకలను మాగుంట అభిమానులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం రాంనగర్ 2వ లైనులోని మాగుంట కార్యాలయంలో మాగుంట సుబ్బరామరెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేకును కోసి పంపిణీ చేశారు. అనంతరం ఒంగోలు నగరంలోని అభిలాష్ హోటల్ సెంటర్, రైల్వే స్టేషన్ రోడ్డులో స్టేట్ బ్యాంక్, అద్దంకి బస్టాండ్ సెంటర్‌లోని మాగుంట సుబ్బరామరెడ్డి గారి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ప్రకాశం జిల్లా అభివృద్ధికి మాగుంట సుబ్బరామరెడ్డి చేసిన సేవలను పలువురు నాయకులు, అభిమానులు కొనియాడారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాగుంట సుబ్బరామిరెడ్డి మనవడు మాగుంట సుబ్బరామ్‌బాబు, ఎన్. లక్ష్మీనారాయణరెడ్డి, మాజీ ఒంగోలు మునిసిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, ఏఎంసి మాజీ చైర్మన్ అయినాబత్తిన ఘనశ్యాం, మారెళ్ళ వివేకానంద, గొర్రెపాటి శ్రీనివాసరావు, డిసిఎంఎస్ మాజీ అధ్యక్షులు, బెల్లం సత్యనారాయణ, ఒంగోలు సూపర్‌బజార్ మాజీ చైర్మన్ తాతా ప్రసాద్, జిల్లా పశుగణాభివద్ధి మాజీ అధ్యక్షులు కుప్పా రంగనాయకులు, కార్పొరేటర్ శ్రీరామ నాగభూషణం పాల్గొన్నారు.

కేంద్ర మంత్రులను కలిసిన ఎంపీ కృష్ణప్రసాద్


కేంద్రమంత్రితో ఎంపీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల ఎంపీ తెన్నేటి కష్ణప్రసాద్ మంగళవారం న్యూఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులను, అధికారులను కలిశారు. బాపట్ల పార్లమెంట్ పరిధిలో రైల్వే లైన్‌లు, నూతన రోడ్లు, పరిశ్రమల ఏర్పాటు గురించి చర్చించి వినతిపత్రాలు అందజేశారు. భారీ పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామిని కలిసి బాపట్ల పార్లమెంట్ పరిధిలో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయాలని తద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని కోరారు. రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌ని, రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ప్రదీప్ గౌర్‌ని కలిసి చీరాలలో వందే భారత్ రైలు నిలుపుదల చేయాలన్నారు.



ధర్నా చేస్తున్న నాయకులు

రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టండి

అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా

ప్రజాశక్తి బాపట్ల

కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వం చేపడుతున్న కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం 2సిఐటియు, ఏపీ రైతుసంఘం, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపట్ల అంబేద్కర్ విగ్రహం నుండి పాత బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు ఎం.వసంతరావు టి. రామారావు, కె.రామ కోటేశ్వరరావు, సురేష్ మాట్లాడారు. రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని రైతు సంఘం నాయకులు ప్రతిజ్ఞ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లు ఆమోదించకపోతే సుదీర్ఘ పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి.సుధీర్, బి.పోతురాజు, కే.శరత్, రైతుసంఘం నాయకులు వేములపల్లి వెంకట రామయ్య, మానవ హరిబాబు, పేర్ని నాగేశ్వరరావు, జి మల్లారెడ్డి పాల్గొన్నారు.

నీటి తీరువా బకాయిలపై

అధికారులు దృష్టి సారించాలి

కలెక్టర్ జె.వెంకట మురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

నీటి తీరువా పన్ను వసూలు లక్ష్యం మేరకు సేకరించాలని అధికారులను కలెక్టర్ వెంకట మురళి ఆదేశించారు. జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో మంగళవారం వీక్షణ సమావేశం ద్వారా కలెక్టర్ సమీక్షించారు. బాపట్ల రెవిన్యూ డివిజన్ పరిధిలో రూ.3.40 కోట్లు బకాయిలు ఉండగా, చీరాల డివిజన్‌లో రూ.5.24 కోట్లు, రేపల్లె డివిజన్లో రూ.4.83 కోట్లు బకాయలు ఉన్నాయన్నారు. జిల్లావ్యాప్తంగా రూ.13.47 కోట్లు బకాయిలపై అధికారులు దష్టి సారించాలన్నారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్డీవోలు పి.గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, జిల్లా అధికారులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

మనువాదుల నుండి రాజ్యాంగాన్ని కాపాడుకుందాం


దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మనువాదులు, మతోన్మాదుల ప్రమాదం నుండి లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకుందామని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపునిచ్చారు. స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చిత్రపటం ఎదుట రాజ్యాంగ పీఠికను చదువుతూ రాజ్యాంగ పరిరక్షణకు కషి సాగిద్దామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ భారత రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవ సందర్భంగా మనువాదుల దుష్ట యత్నాలు అడ్డుకునే విధంగా ఉద్యమాలు సాగాలని ఆకాంక్షించారు. ఐద్వా నగర అధ్యక్ష కార్యదర్శులు బి.గోవిందమ్మ, జి.ఆదిలక్ష్మి, నాయకులు కె.రాజేశ్వరి, బి.పెద్ద గోవిందమ్మ, జి.కళ్యాణి, ఎస్‌డి అమీరున్నీసా పాల్గొన్నారు.

దళిత, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో..

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మార్చి మనుస్మతి ని అమలు చేసే ప్రయత్నాలను అడ్డుకోవాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రఘురామ్ తెలియజేశారు. ఒంగోలు కలెక్టరేట్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజ్యాంగ పీఠిక చదివి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, ఓపిడిఆర్ నాయకులు చావల సుధాకర్‌రావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు కాల సుబ్బారావు దళిత ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

జెవివి ఆధ్వర్యంలో..

ప్రపంచంలోనే భారత రాజ్యాంగం అతి పెద్ద లిఖిత రాజ్యాంగమని, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని జనవిజ్ఞానవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సి.హెచ్. జయప్రకాష్ తెలిపారు. రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకొని జెవివి ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో శ్రీరామ్ ఒలింపియాడ్ స్కూల్, సెయింట్ జేవియర్ బాలికల జూనియర్ కళాశాల, శ్రీరామ్ కాన్సెప్ట్ స్కూల్‌లలో 'రాజ్యాంగం ప్రాధాన్యత' అనే అంశంపై విద్యార్థులకు వకత్వ పోటీలను నిర్వహించారు. జె.వి.వి నగర అధ్యక్ష-ప్రధాన కార్యదర్శులు యస్.వి. రంగారెడ్డి, ఎన్ టి వెంకటేష్ శ్రీరాం ఒలింపియాడ్ స్కూల్ ప్రిన్సిపల్ రామిరెడ్డి ప్రసంగించారు.

ఆటల పోటీలతో

నైపుణ్యాలకు మెరుగులు

- కలెక్టర్ వెంకటమురళి
- అంతర్ జిల్లాల బీచ్ వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు


బీచ్ వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఆటల పోటీలు యువతలోని నైపుణ్యాలకు మెరుగులు దిద్దుతాయని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో 68వ అంతర్ జిల్లాల బీచ్ వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను కలెక్టర్ వెంకట మురళి మంగళవారం జెండా ఊపి ప్రారంభించారు. ముందుగా ఎస్‌జిఎఫ్ జెండాను కలెక్టర్ ఆవిష్కరించారు. బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మరాజు జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం క్రీడాకారులు జిల్లాల వారీగా కవాతు నిర్వహించారు. కలెక్టర్ బీచ్ వాలీబాల్ బంతిని కొట్టి క్రీడాకారులలో స్ఫూర్తినించారు. ముప్పాయపాలెం పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ పోటీలలో విజేతలైన వారు అంతర్రాష్ట్ర పోటీ లలో బహుమతులు సాధించాలన్నారు. పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన 13 జిల్లాల క్రీడాకారులకు మంచి వసతి, భోజనం కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కార్తీక మాసంలో ఇలాంటి పోటీలు నిర్వహించడం శుభ పరిణామమన్నారు. సూర్యలంక బీచ్‌లో అంతర్ జిల్లాల పోటీలు నిర్వహించడం సంతోషదాయకమని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు అన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, బాపట్ల ఆర్‌డిఒ పి.గ్లోరియా, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ చీఫ్ కోచ్ కె.పాల్‌కుమార్, అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి భానుమూర్తి, 13 జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

అధ్యక్ష, కార్యదర్శులుగా అబ్దుల్ హై, వీరాంజనేయులు


అబ్దుల్ హై, వీరాంజనేయులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా షేక్ అబ్దుల్ హై, డి.వీరాంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఒంగోలు టిటిడి కళ్యాణ మండపంలో యుటిఎఫ్ ప్రకాశం జిల్లా స్వర్ణోత్సవ మహాసభలు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఓ. వీరారెడ్డి అధ్యక్షతన రెండు రోజులు ఘనంగా జరిగాయి. యుటిఎఫ్ జిల్లా కమిటీ ఎన్నికలను రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు పర్యవేక్షించారు. ఎన్నికల అధికారిగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నవ కోటేశ్వరావు వ్యహరించారు. జిల్లా ఆఫీస్ బేరర్స్, స్టేట్ కౌన్సిలర్, ఆడిట్ కమిటీ మెంబర్స్, ఫ్యామిలీ వెల్ఫేర్ స్కీమ్ డైరెక్టర్స్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

జిల్లా ఆఫీస్ బేరర్స్ :

యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులుగా ఎస్ రవి, జిల్లా అధ్యక్షులుగా షేక్ అబ్దుల్ హై, జిల్లా సహాధ్యక్షులుగా ఐవి రామిరెడ్డి, జిల్లా సహాధ్యక్షురాలుగా జి ఉమామహేశ్వరి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా డి.వీరాంజనేయులు, జిల్లా కోశాధికారిగా ఎన్.చిన్న స్వామి ఎన్నికయ్యారు.

జిల్లా కార్యదర్శులు :

యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులుగా నల్లూరి వెంకటేశ్వరరావు, ఎం బాలరాజు, బి. శ్రీరాములు, టి. రాజశేఖర్, పి .బాల వెంకటేశ్వర్లు, బి .బాబు నాయక్, ఏ. సురేష్, టి.రమణా రెడ్డి, కె. వెంకయ్య, ఏ .పోతులూరయ్య, ఎం. సత్యనారాయణ రెడ్డి, మీనిగ శీను, పి. వెంకటేశ్వర్లు, సిహెచ్. ప్రభాకర్ రెడ్డి ఎం. సంధ్యారాణి ఎన్నికయ్యారు.

రాష్ట్ర కౌన్సిలర్స్ :

షేక్ అబ్దుల్ హై, డి.వీరాంజనేయులు, ఓవి వీరారెడ్డి, పి. రాజసులోచన, ఎస్. ఉమామహేశ్వరి, బివి నరసింహారావు, ఎస్‌కె ఖాజా రహమతుల్లా, జి.కోటేశ్వరరావు, జె. కేశవరాజు, పి.రమణారెడ్డి ఎన్నికయ్యారు.

జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు :

కన్వీనర్‌గా యం.రాము, యస్.శ్రీనివాసులు, బి.బుజ్జిబాబు, టి. వెంకటేశ్వర్లు, ఆర్. శ్రీనివాసరెడ్డి, పి. చలమయ్య, వి. ఆనంద కుమార్ ఎన్నికయ్యారు.

కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్లు

కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్లుగా 16 మంది ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఆధార్ సెంటర్‌ను పునరుద్ధరిస్తాం: ఎంపిడిఒ

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని అమానుగుడిపాడు ఆధార్ సెంటర్‌ను త్వరగా పునరుద్ధరణ చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపిడివో బి శ్రీనివాసులు తెలిపారు. ప్రజాశక్తి దినపత్రికలో ఈ నెల 25వ తేదిన 'ఆధార్ కోసం అవస్థలు' శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన బి శ్రీనివాసులు మాట్లాడుతూ యర్రగొండపాలెం మండలంలో ఐదు ఆధార్ సెంటర్లు ఉన్నట్లు తెలిపారు. అందులో నాలుగు ఆధార్ సెంటర్లు పని చేస్తున్నాయన్నారు. అమానుగుడిపాడులోని ఆధార్ కేంద్రం ప్రస్తుతం పని చేయడం లేదన్నారు. దానిని త్వరగా పునరుద్ధరణ చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ నెల 29 వరకు మండలంలోని గ్రామాల్లో ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు చెప్పారు.